“ మాయమైపోతున్నడమ్మా మనిషన్నవాడు..మచ్చుకైనా లేడు చూడు మానవత్వం ఉన్న వాడు..” అంటూ అందెశ్రీ కలం నుంచి జాలువారిన పదాలు అక్షర సత్యాలుగా మారాయి. మద్యానికి బానిసై తాగడానికి డబ్బులు ఇవ్వలేదని కన్న తల్లిని, తండ్రిని కడతేర్చిన కొడుకులు..కామాంధుడికి కామానికి మైనర్ బాలిక బలి..ఆస్తి పంచితే కాని తల్లితండ్రులకు తలకొరివి పెట్టనన్న ఓ కుమారుడు..వివాహేతర సంబంధంతో కన్న కొడుకును బలితీసుకున్న తల్లి..ప్రియుడితో కలిసి భర్తను హత్య చేసిన భార్య..వృద్ధాప్యంలో కొడుకులు పట్టించుకోకపోవడంతో అనాథలుగా మారిన తల్లితండ్రులు..ఆస్తి పంచుకొని తల్లిని బయటకు గెంటేసిన మరో కొడుకు..ఆరేండ్ల చిన్నారిపై కామాంధుడి అకృత్యం..ఇలా సంఘటనలు నిత్యకృత్యమయ్యాయి..వార్త పత్రికల్లో, టీవీ ఛానళ్లలో చూస్తూనే ఉన్నాం..

- మహబూబ్‌నగర్ బ్యూరో, జూన్ 15, ప్రభాతవార్త

“ అతి సర్వత్ర వర్జయేత్ ”

(అతి ఎప్పుడైనా అనర్థమే. ఏ విషయంలోనూ అతిగా ఉండకూడదు అని అర్థం. రావణుడు సౌందర్యవతి అయిన సీతను కోరుకొని ఎవరు చెప్పినా వినక అతి గర్వముచే నాశనం కాబడ్డాడు. దుర్యోధనుడు మిక్కిలి ఈర్ష్యతో చెడ్డాడు. అలాగే బలి చక్రవర్తి కూడా అతిశయించిన దాన గుణం వల్ల అధఃపాతాళానికి తొక్కబడ్డాడు.)

మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట

మానవత్వమా నువ్వెక్కడా..?

“అవసరానికి మించింది, ఏదైనా విషంతో సమానం”
– స్వామి వివేకానంద

- మంటగలుస్తున్న మానవ సంబంధాలు
- కనమరుగవుతున్న కన్నపేగు బంధాలు
- వృద్ధాప్యంలో ‘వంతుల’ బాధ్యతలు
- రూ.100కే కన్నతల్లిని కడతేరుస్తున్న ‘కొడుకులు’
- అడుగు జాగ కోసం అంతుచూసుకుంటున్న అన్నదమ్ములు
- పాలం,గెట్ల పంచాయతీల్లో పోయిన ప్రాణాలెన్నో..

సండే స్పెషల్

ప్రాణమున్నంత వరకు ఒక్కటిగా కలిసి బతుకుతానని అగ్ని సాక్షిగా ప్రమాణం చేసిన చేతులు చెడు సావాసాలకు దారి తీస్తున్నాయి. రక్తం పంచుకొని ఒకే కడుపులో పుట్టిన అన్నదమ్ములు జీవితాంతం ఆప్యాయతలు పంచుకోవాల్సింది పోయి కత్తులు దూసుకుంటున్నారు..కోడలిపై అత్త, తండ్రిపై కొడుకు, అన్నపై తమ్ముడు, తమ్ముడిపై అన్నా ఇలా ఏ బంధం చూసినా ఏమున్నది గర్వకారణం అనే రీతిలో మానవ సంబంధాలు మంటగలిసిపోతున్నాయి. చదువులు సంపాద పెరిగినా,,మానవ సంబంధాలు, నైతిక విలువలు సన్నగిల్లాయి. పోటి ప్రపంచంలో ధనార్జనే ధ్యేయంగా కాలం సాగుతుంది. డబ్బు సంపాదనలో మనిషీ పరుగులు తీస్తున్నాడు. మానవుడు కనిపెట్టిన సృష్టి వికృత చేష్టలతో తిరిగి మానవుడినే శాసించే స్థాయికి చేరుకున్నది. కృత్రిమ బంధాలు పోవాలి..కుటుంబ సంబంధాలు పెరగాలి..మనిషి తోటి మనిషికి విలువ ఇవ్వాలి..సమాజం అంటేనే మానవ సంబంధాల సమ్మిళితం.

ఎక్కడి నుంచి ఎక్కడి దాకా..

మూడు దశాబ్దాల కిందట సమాజంలోనే విపరీతంగా మార్పులు చోటుచేసుకన్నాయని చెప్పవచ్చు. అందుకు ప్రధాన కారణం నగరీకరణ, పట్టణీకరణ. గ్రామాల నుంచి పట్టణాలకు తరలడం, ఆచార వ్యవహారాలు మారడంతో ప్రపంచమే ఒక కుగ్రామంగా మారింది. మెల్లెమెల్లెగా మానవ సంబంధాలు కాస్తా ‘ మనీ సంబంధాలు’గా మారుతూ వస్తున్నాయి. వ్యక్తులు, సమూహాలు, కుటుంబాల మధ్య ఉన్న ప్రేమానురాగాలు, ఆప్యాయతలు, సాన్నిహిత్య సంబంధాలు మృగ్యమవుతున్నాయి. వేషభాషలు, ఆహారపు అలవాట్లు కట్టు బొట్టుతో పాటు అన్ని మారాయి. అంతరిక్షం దూరాలను అందుకున్న మనిషి పక్కనే ఉన్న మనిషిని మర్చిపోతున్నాడు. మనుషుల మధ్య మానసిక దూరం పెరిగింది. ఉమ్మడి కుటుంబం నుంచి విచ్ఛిన్నమై తల్లిదండ్రులను, అన్నాదమ్ములను, అక్కాచెళ్లెల్లను వేరు చేసే దాకా వెళ్లా. సొంత ఊర్లో సొంత ఇంట్లో స్వేచ్ఛ లేదని, పట్టణంలో ఇరుకు గదులున్న ఇంట్లో కిరాయికి మారేంతలా మార్చేశాయి మన సంబంధాలు. ఇంట్లో ఒక్క తండ్రి కష్ట పడి పదిమందిని పోషించిన రోజుల నుంచి నేడు నలుగురు కొడుకులున్నా ఒక్క తల్లిదండ్రిని కడుపులో పెట్టుకుని పోషించలేక కేర్ సెంటర్లకు, ఓల్డ్ ఏజ్ హోంలకు పంపించే దౌర్భాగ్య స్థితికి చేరుకున్నాం మనం.

డబ్బు, వివాహేతర, భూతగాదాలే అధికం..

మారుతున్న కాలంలో ప్రజల జీవన శైలిలో పెనుమార్పులు చోటుచేసుకుంటున్నాయి. ఆర్థిక స్థితి మెరుగైన ప్రతి ఒక్కరు విలాసవంతమైన జీవనానికి అలవాటు పడుతున్నారు. మానవ సంబంధాలు కరువై మనీ సంబంధాలు పెరిగాయి. డబ్బు పెరగడంతో ఆలోచనలు, జీవన శైలి అన్ని పెరిగి చెడు వ్యసనాలకు అలవాటు పడుతున్నారు. సమాజ కట్టుబాట్లను చెరిపి ఇష్టారీతిగా వ్యవహరిస్తున్నారు. వివాహేతర సంబంధాలకు కూడా డబ్బు ఒక ప్రధాన కారణంగా చెప్పవచ్చు. పెరిగిన భూముల ధరలతో గ్రామాల్లోనూ క్రైం రేట్ పెరిగింది. కుంట పొలం కోసం ప్రాణాలు తీసుకుంటున్న ఘటనలు నిత్యం కోకొల్లలు. పెరుగుట విరుగుటకే అనే సామేత అక్షరాల సత్యం అనిపిస్తున్నది. ఒకే గ్రామంలో ఒకే ఇంట్లో కలిసి ఉండాల్సిన మనుషులు, కడతేర్చుకునే దాకా వెళ్తున్నారు.

మానవ సంబంధాలు తగ్గి..దూరం పెరిగి..

- వస్తువులను వాడుకొని, మనుషులను ప్రేమించాలి. కానీ మానవ మేధస్సు పెరిగే కొద్దీ వస్తువులను ప్రేమించి, మనుషులను వాడుకుంటున్నారు. ఇది ప్రకృతి విరుద్ధం.
- మనిషి టెక్నాలజీని ఎంతలా అభివృద్ధి చేశాడంటే ఖండాలు దాటి ఉన్న వారితో క్షణాల్లో ఫోన్లో మాట్లాడి, వీడియో కాల్‌లో చూసి సంబురపడేంత..కానీ పక్కింట్లో ఎవరు ఉన్నది..ఏం చేస్తున్నారో కూడా తెలియనంత దూరం పెరిగింది.
- నలుగురు ఉన్న ఒకే ఇంట్లో ఎదురుగా మాట్లాడుకోలేక బయటకు వెళ్లాక సెల్‌ఫోన్‌లో మెసెజ్ పెట్టేంత దాకా..దూరం పెరిగింది.
- ఒకే ఇల్లు ఉన్నా రెండు పొయ్యిలు వెలిగేదాకా, ఒకే ఇల్లు ఉన్నా పైన, కిందా ఒక్కొక్కరు ఉండేదాకా..
- 30ఏండ్ల కిందట ఊరంతా ఒకే టీవీ ఉంటే అందరూ అక్కడికే వెళ్లి టీవీలు చేసేవారు..ఇప్పుడు ఒకే ఇంట్లో రెండు టీవీలు ఎవరికి నచ్చిన, మెచ్చిన ప్రోగ్రామ్‌లు వారు చేసుకునేంత వెసులుబాటు ఉండే దాకా పెరిగింది.
- చంద్రమండలం మీద కాలు పెట్టి బాహ్యప్రపంచం గెలిచిన మానవుడు పక్కింట్లో ఎవరు ఉన్నదో కూడా తెలియని పరిస్థితి. కృత్రిమ మేధస్సు, నగరీకరణ,ప్రపంచీకరణతో అన్ని క్షణాల్లో తెలుస్తున్నాయి..కానీ తన పక్కనే ఓ మనిషి మరో మనిషిని గుర్తించి ఆప్యాయంగా మాట్లాడలేని దుస్థితి నెలకొన్నది.

మహబూబ్‌నగర్ జిల్లాలో కేసుల వివరాలు

కేసులు	2023	2022	2021
పోక్సో	115	133	122
రేప్	97	00	00
కిడ్నాప్	73	83	85
మిస్సింగ్	10	05	06
సూసైడ్ డెత్స్	06	01	06

వస్తు వ్యామోహం పెరిగి పోయి..

మనిషికి కనీస అవసరాలు ఉండడానికి ఇల్లు, తినడానికి తిండి, కట్టుకోవడానికి బట్టలు ఉండాలి. కనీస అవసరాలు తీరగానే మనిషి సహజంగానే విలాసాలవైపు వెళ్తున్నాడు. బైక్ పై వెళ్లే వారికి కారులో వెళ్లాలని,కొంత సంపాదించగానే ట్రైన్‌లో వెళ్లాలని ఇంకొంత సంపాదించగానే విమానంలో వెళ్లాలని అనిపిస్తుంది. ఇలా డబ్బు రాగానే విలాసానికి అలవాటు పడి చెడు వ్యవసనాలకు దారితీసే అవకాశాలు ఎక్కువగా ఉంటున్నాయి. తనపై వ్యక్తిగత నియంత్రణ ఉండాలి. ఈ మధ్య కాలంలో సినిమాల ప్రభావం ఎక్కువగా ఉంది. సినిమానే జీవితం అనుకుని నిజ జీవితంలో కూడా అలాగే చేస్తున్నారు. అశ్లీలత, నేర ప్రవృత్తి కలిగిన వాటికి ఎక్కువగా ఆకర్షితులవుతున్నారు. నేనే హీరో అనే భావన పెరిగి తన మీద నియంత్రణ కోల్పోయి ఇష్టారీతిగా ప్రవర్తిస్తుంటారు.క్షణికావేశంతో జీవితాలు నాశనం చేసుకుంటున్నారు. ఒక్క క్షణం ఆలోచించండి. ఎంతో అందమైన అద్భుతమైన జీవితాన్ని అర్థంతరంగా నాశనం చేసుకుంటున్నారు.

- డా.వంగీపురం శ్రీనాథాచారి, ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు, లైఫ్ కోచ్

దృష్టి సారించాల్సినవి..

1.అందరినీ చేర్చుకోవడం. విశాల దృక్పథం కలిగి ఉండడం. అందరు మనవాళ్లే అనే భావన ఏర్పడాలి.
2.భావోద్వేగ నియంత్రణ. కుటుంబ సభ్యులు మంచి మంచి కోరి తిట్టినా గుర్తించి మెలగాలి. కానీ ఒకటికి మూడు తిట్టడం సరై భావన కాదు. నువ్వు కాకపోతే నన్నెవరు మందలిస్తరు.. అనే -మిగతా 3లో..

ఉమ్మడి జిల్లాలో కలెక్టర్ల బదిలీలు

- జోగులాంబ గద్వాల జిల్లా మినహా అందరూ బదిలీ
- ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం

మహబూబ్‌నగర్ కలెక్టర్ విజయేంద్ర

నారాయణపేట కలెక్టర్ సిక్తాపట్నాయక్

నాగర్‌కర్నూల్ కలెక్టర్ బదావత్ సంతోష్

వనపర్తి కలెక్టర్ ఆదర్శ్ సురభి

మహబూబ్‌నగర్ బ్యూరో, జూన్ 15, ప్రభాతవార్తః రాష్ట్రంలో భారీగా ఐఏఎస్‌లు బదిలీ అయ్యారు. ఇందులో భాగంగా ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని ఐదు జిల్లాలకుగానూ జోగులాంబ గద్వాల కలెక్టర్ మినహా నాలుగు జిల్లాలకు కలెక్టర్ల బదిలీ అయ్యారు. ఇప్పటివరకు మహబూబ్‌నగర్ కలెక్టర్‌గా జి రవికుమార్ ఉండగా బి విజయేంద్ర నూతన ఐఏఎస్‌గా నియామకం అయ్యారు. హైదరాబాద్ ఆర్‌అండ్‌బీ స్పెషల్ సెక్రెటరీగా పనిచేశారు. మహబూబ్‌నగర్ కలెక్టర్ ఎక్కడికి పోస్టింగ్ ఇవ్వలేదు. సీఎస్‌కు రిపోర్ట్ చేయాలని ఆదేశించారు. నారాయణపేట నూతన కలెక్టర్‌గా సిక్తా పట్నాయక్ నియమితులయ్యారు. ఇక్కడ పని చేసిన కోయ శ్రీహర్ష పెద్దపల్లి కలెక్టర్‌గా బదిలీ అయ్యారు. నూతనంగా ఏర్పడిన జిల్లాలో రోనాల్డ్ రోస్,వెంకట్‌రావు, దాసరి హరిచందన, కోయ శ్రీహర్ష పని చేశారు. సిక్తాపట్నాయక్ 2014 మొదట ఆదిలాబాద్ ఆ తర్వాత హనుమకొండ కలెక్టర్‌గా పని చేశారు. నారాయణపేట జిల్లా రెండో జిల్లా అధికారిగా సిక్తా పట్నాయక్ బాధ్యతలు చేపట్టనున్నారు. నాగర్‌కర్నూల్ జిల్లా నూతన కలెక్టర్‌గా బదావత్ సంతోష్ నియమితులయ్యారు. ప్రస్తుతం మంచిర్యాల కలెక్టర్‌గా విధులు నిర్వర్తిస్తున్న సంతోష్ నాగర్‌కర్నూల్‌కు నియమిస్తూ సీఎస్ శాంతికుమారి ఉత్తర్వులు జారీ చేశారు. వనపర్తి కలెక్టర్ తేజల్ నందలాల్ బదిలీ అయ్యారు. వనపర్తి జిల్లా నూతన కలెక్టర్‌గా ఖమ్మం మున్సిపల్ కమిషనర్‌గా విధులు నిర్వర్తిస్తున్న 2018 ఐఏఎస్ బ్యాచ్‌కు చెందిన ఆదర్శ్ సురభి వనపర్తి జిల్లా కలెక్టర్‌గా నియమిస్తూ సీఎం ఉత్తర్వులు జారీ చేశారు.

సమన్వయంతో అభివృద్ధి చేసుకుందాం

మఖ్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

అమరచింత మండల సభలో మాట్లాడుతున్న మఖ్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

అమరచింత, జూన్ 15 ప్రభాతవార్త : రాజాకీయాలకు అతీతంగా ప్రజా ప్రతినిధులు, అధికారులతో కలిసి సమన్వయంతో అభివృద్ధి చేసుకుందామని మఖ్తల్ ఎమ్మెల్యే, వాకిటి శ్రీహరి ఉన్నారు. శనివారం అమరచింత మండల సర్వసభ్య సమావేశం వనపర్తి జిల్లా జడ్పిచైర్మన్ లోకనాథ్‌రెడ్డితో కలసి ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం త్రాగునీటికి ఎలాంటి ఇబ్బందులు కలవకుండా ముందు జాగ్రత్తగా 50 లక్షలు నిధులు మంజూరు చేసి గ్రామాలలో తాగునీటి సౌకర్యం ఏర్పాటు చేశామని ఆయన అన్నారు. అలాగే 2 కోట్ల నిధులతో గ్రామాలలో సిసి రోడ్లు ఏర్పాటు చేశామని ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం ధర్మాపురం, నందిమల్ల, సింగంపేట ఆయా గ్రామాలకు సంబంధించిన రోడ్లను వేస్తామని ఆయన అన్నారు. ప్రభుత్వం బడిబాట కార్యక్రమం భాగంగా అమరచింత మండలానికి కోటి ఆరు లక్షల నిధులుతో పాఠశాలలో మరమ్మత్తుల కార్యక్రమం చేపట్టామని జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాల గదుల నిర్మాణానికి 10 కోట్ల నిధులు మంజూరయ్యాయని ఆయన తెలిపారు. అమరచింతలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేసి వచ్చే విద్యా సంవత్సరం నుండి జూనియర్ కళాశాల తరగతులను ప్రారంభిస్తామని ఆయన హామీ ఇచ్చారు. అభివృద్ధిలో కేరళను ఆదర్శంగా తీసుకోవాలి. దేశంలో కేరళ రాష్ట్రాన్ని ఆదర్శంగా తీసుకొని అభివృద్ధిలో ముందుకు సాగాలని వనపర్తి జిల్లా జడ్పి చైర్మన్ లోకనాథ్ రెడ్డి మండల సభలో ప్రజాప్రతినిధి కోరారు గ్రామాలో అంగన్వాడీ, ఆశ కార్యకర్తల, సేవలను వినియోగించుకొని గ్రామాల అభివృద్ధికి సహకరించుకోవాలని అలాగే తెలంగాణ రాష్ట్రంలో 40 ఉన్నారని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశలతో పాటు ఉపాధి కల్పించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చుక్క మాలతి, ఎంపీడీఓ శ్రీనివాసులు, జడ్పిటిసి సరోజ, వైస్ ఎంపీపీ బాల్ రెడ్డి, ప్రజాప్రతిధులు పాల్గొన్నారు.

ప్రధాని సహకారంతో పాలమూరు అభివృద్ధికి కృషి

- మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ
- చిన్నరాజమూరు అంజన్నకు యంపీ పూజలు

దేవరకద్ర,జూన్ 15 ప్రభాతవార్త: ప్రధాని నరేంద్రమోడి సహాయ సహకారలతో పాలమూరు జిల్లా అభివృద్ధికి కృషి చేస్తానని యంపీ డీకే అరుణ అన్నారు. తమ ఇలవేల్పు దైవం దేవరకద్ర మండలం చిన్నరాజమూరు అంజనేయస్వామికి శనివారం బీజేపి దేవరకద్ర నియోజకవర్గ ఇంచార్జి కొండ ప్రశాంత్‌రెడ్డి దేవాలయం వద్ద ఎంపీకి ఆలయమర్యాదలతో పూర్ణకుంభంతో అర్చకులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎంపీ విలేకరుల సమావేశంలో మాట్లాడారు. వచ్చే 5ఏళ్ళ పాటు పార్టీని బలోపేతం చేసుకోవడంతో పాటు పాలమూరు జిల్లా దిశదశ మార్చేందుకు కృషి చాస్తానన్నారు. దేశాభివృద్ధి కేవలం బీజేపితోనే సాధ్యమవుతుందన్నారు. పార్టీ అహర్నిషలు ప్రజాసంక్షేమానికి పాటుపడుతుందన్నారు. మంత్రి పదవి ఆశించడంలో తప్పు లేదన్నారు. కూటమి సమిష్టి నిర్ణయాల ప్రకారం మంత్రి పదవులు వచ్చాయన్నారు.పార్టీ ఎప్పుడు ఏ అవకాశం ఇచ్చిన చేసేందుకు సిద్ధంగా ఉన్నానన్నారు. ఎంపీగా పాలమూరు జిల్లా అభివృద్ధికి ఈ ప్రాంత ప్రజలకు సేవ చేసేందుకు శక్తి సామర్థ్యాలు ఇవ్వాలని ఆంజనేయస్వామికి మొక్కుకున్నట్లు ఆమె తెలిపారు. చిన్నరాజమూరు ఆంజనేయస్వామి ఆశీస్సులు జిల్లా ప్రజలపై ఎల్లప్పుడు ఉండాలన్నారు. ఎన్నికల ముందు మొక్కుకున్న మొక్కు ప్రకారం స్వామి వారిని దర్శించుకొన్నట్లు ఆమె తెలిపారు. ఎంపీగా గెలచి మొదటిసారి చిన్నరాజమూర్ గ్రామానికి వచ్చిన సందర్భంగా ఎంపీకి గ్రామస్తులు, పార్టీ నాయకులు కూడ ఘనంగా స్వాగతం పలికాలు. శాలువాలు కప్పి పూలమాలలు వేసి సన్మానించారు. కార్యక్రమంలో బీజేపి పార్టీ రాష్ట్ర నాయకురాలు పద్మజారెడ్డి, జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, దేవరకద్ర నియోజకవర్గ ఇంచార్జి కొండ ప్రశాంత్‌రెడ్డి, మండలం పార్టీ అధ్యక్షుడు కృష్ణంరాజు, జిల్లా కార్యదర్శి కొత్తకాపు నారాయణరెడ్డి, కొండ అనిల్‌కుమార్‌రెడ్డితో పాటు మండలం పార్టీ పాల్గొన్నారు.

చిన్నరాజమూర్‌లో ఎంపీకి పుర్ణకుంభంతో స్వాగతం పలుకుతున్న అర్చకులు

పరిశ్రమలకు అనుమతులు అందించాలి

పరిశ్రమల ప్రోత్సాహక మండలి సమావేశంలో కలెక్టర్ జి.రవి నాయక్

మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ జి.రవినాయక్

మహబూబ్‌నగర్ బ్యూరో జూన్ 15 ప్రభాతవార్త: జిల్లాలో టిఎస్ఐపాస్ ద్వారా పరిశ్రమల స్థాపనకు అవసరమైన అనుమతులను ప్రభుత్వ నిబంధనల ప్రకారం నిర్దేశిత సమయంలోగా అందజేయాలని జిల్లా కలెక్టర్ జి. రవి నాయక్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో జిల్లా కలెక్టర్ జిల్లాలో పారిశ్రామికాభివృద్ధి పరిశ్రమలకు అందించే ప్రోత్సాహక అంశాలపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలలో ఉన్న పరిశ్రమ ప్రోత్సాహక కమిటీ ద్వారా జిల్లాలో టిఎస్ఐపాస్ చట్టం 2014 ప్రకారం ఏర్పాటు చేయనున్న పరిశ్రమలకు వివిధ శాఖల ద్వారా జారీ చేయాల్సిన అనుమతులలో పెండింగులో ఉన్న దరఖాస్తులను పరిశీలించి సత్వరమే అనుమతులు ఇవ్వాలని ఆదేశించారు. జిల్లాలో టి.ఫ్రైడ్ ద్వారా ఎస్సీ, ఎస్టి, ఔత్సాహికులు నెలకొల్పిన ట్రాన్స్ఫోర్టు యూనిట్లకు పెట్టుబడి రాయితిని కలెక్టర్ మంజూరు చేశారు. ఎస్సి లకు ట్రాన్స్ఫోర్టు సెక్టారులో 13 మందికి, ఎస్టిలకు 45 మందికి పిహెచ్‌సి కేటగిరికి చెందిన ఇద్దరికి పెట్టుబడి సబ్సిడి మంజూరు చేశారు. ఈ సమావేశంలో పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ బాబు రావు, లీడ్ డిస్ట్రిక్టు మేనేజర్ భాస్కర్, భూగర్భ జలవనరుల శాఖ డిడి రాజేందర్ పాల్గొన్నారు.

దివ్యాంగులకు వీల్ చైర్లు పంపిణీ

ముఖ్యఅతిథిగా పాల్గొన్న కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

వనపర్తి ప్రతినిధి, జూన్ 15 ప్రభాతవార్త : దివ్యాంగులను అన్ని విధాలుగా ఆదుకోవడానికి ఎల్లవేళలా జిల్లా యంత్రాంగం సహకారం ఉంటుందని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. శనివారం వనపర్తిలోని వికలాంగుల పునరావాస కేంద్రంలో బ్రింగ్ ఏ స్మైల్ ఫౌండేషన్ తరపున 26మంది దివ్యాంగులకు వీల్ చైర్లు పంపిణీ చేయగా ఈ కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దివ్యాంగులకు సేవ చేయడం ఎంతో గొప్ప విషయమని, వారిని అన్ని విధాలుగా ఆదుకోవడానికి ఎల్లవేళలా జిల్లా యంత్రాంగం తరపున సహకారం అందిస్తామని తెలిపారు. దివ్యాంగుల కోసం జిల్లాలోని 7 వికలాంగుల పునరావాస కేంద్రాలు (సైబర్ హుడ్ సెంటర్లు) గొప్ప సేవలు అందిస్తున్నాయని ప్రశంసించారు. ఈ కేంద్రాల్ని బలోపేతం చేయడం కోసం అన్ని రకాలుగా సహకారం అందిస్తామన్నారు. కేంద్రాల్లో ఎవైతే అవసరాలు ఉన్నాయో వాటిని గుర్తించి జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ ద్వారా తమ దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తామన్నారు. దివ్యాంగులకు చేయూత అందించడంలో భాగంగా నేడు బ్రింగ్ ఏ స్మైల్ ఫౌండేషన్ తరపున వీల్ చైర్ల పంపిణీ చేయడం ఆనందంగా ఉందన్నారు. బ్రింగ్ ఏ స్మైల్ ఫౌండేషన్ కూడా ఎల్లప్పుడూ దివ్యాంగుల సేవలో ముందుంటుందని, వారి సేవలు ఎంతో గొప్పవని ప్రశంసించారు. కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగేంద్ర, అడిషనల్ డిఆర్డిఓ భీమయ్య, బ్రింగ్ ఏ స్మైల్ ప్రతినిధులు రాజశేఖర్, వినోద్, మహిళా సమాఖ్య అధ్యక్షురాలు, డీపీఎంలు, ఏపీఎంలు, సీసీలు, సెర్ప్ పాల్గొన్నారు.

దివ్యాంగులకు వీల్ చైర్లు అందిస్తున్న కలెక్టర్, బ్రింగ్ ఏ స్మైల్ ఫౌండేషన్ సభ్యులు

కల్వకుర్తికి స్కిల్ డెవలప్‌మెంట్ కళాశాల

ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కసిరెడ్డి

కల్వకుర్తిటౌన్, జూన్ 15 ప్రభాతవార్త: కల్వకుర్తి నియోజకవర్గానికి సీఎం రేవంత్‌రెడ్డి స్కిల్ డెవలప్‌మెంట్ కళాశాల మంజూరు చేశారని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పేర్కొన్నారు. శనివారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ స్కిల్ డెవలప్‌మెంట్ కళాశాల కోసం 100 ఎకరాల స్థల సేకరణ కోసం రెవెన్యూ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహిం చినట్లు తెలిపారు. కల్వకుర్తి, వెల్దండ, ఆమనగల్లు తదితర ప్రాంతాల్లో ప్రపంచ స్థాయిలో పోటీపడే విధంగా 100 ఎకరాల్లో నిర్మించేందుకు సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలు జారీ చేశారన్నారు. అధునాతన స్థాయిలో టెక్నాలజీ అవసరమైన విధంగా ఉండేం దుకు పెద్ద ఎత్తున కళాశాల నిర్మాణం కోసం స్థలాన్ని పరిశీలించాలన్నారు. అదే విధంగా కల్వకుర్తి పట్టణంలో నిర్మించేందుకు సర్వే నెంబరు 99లో 3 ఎకరాల స్థలాన్ని గుర్తించినట్లు అధికారులు తెలిపారు. సుమారు 5ఎకరాల స్థలం అవసరమని, ప్రజలకు సౌకర్యంగా ప్రధాన రోడ్డుకు అందరికి అనువుగా ఉండేందుకు స్థలాన్ని చూడాలన్నారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ఠాకూర్ బాలాజీసింగ్, కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్‌కుమార్, సీనియర్ నాయకులు అశోక్‌రెడ్డి ఉన్నారు.

ఊట్కూర్ హత్య కేసులో

ఐదుగురు రిమాండ్

నారాయణపేట ఎస్పీ యోగేష్ గౌతమ్

మహబూబ్‌నగర్ బ్యూరో, జూన్ 15, ప్రభాతవార్తః నారాయణపేట జిల్లా ఊట్కూర్ మండలం చిన్నిపొర్లలో సంచలనం సృష్టించిన దళితకాలనీకి చెందిన సంజీవ్(28) హత్య కేసులో ఐదు మంది నిందితులను అరెస్ట్ చేసినట్లు ఎస్పీ యోగేష్ గౌతమ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈకేసులో ఇద్దరు నిందితులు చికిత్స పొందుతున్నారని, మిగతా ఇద్దరు పరారీలో ఉన్నారని వారిని త్వరలోనే పట్టుకుంటామని తెలిపారు. ఈ కేసు విషయంలో ఊట్కూర్ ఎస్సై శ్రీనివాసులు ఇప్పటికే సస్పెండ్ చేసినట్లు తెలిపారు. చిన్నపొర్లలో దళితకాలనీకి చెందిన పెద్ద సవారప్ప,అతని కుమారుడు సంజీవ్(28)సోదరుడు చిన్న సవారప్ప మరదలు కవిత వారి పేరుపై ఉన్న పొలంలో విత్తనాలు విత్తేందుకు వెళ్లిన క్రమంలో వీరిపై దాయాదులు ఆశప్ప,చిన్నవెంకటప్ప,ఆటో సంజీవ్,శ్రీను, కిష్టప్ప,నట్టలప్పతోపాటు మరికొందరు రాళ్లు కర్రలతో దాడికి తెగబడడంతో చికిత్స పొందుతూ సంజీవ్ మృతిచెందిన సంగతి తెలిసిందే. సంజీవ్‌ను అత్యంత పాశవికంగా కర్రలతో కొడుతూ ఉన్న వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడంతో సీఎం రేవంత్‌రెడ్డి సైతం ఈ విషయంపై సీరియస్ అయ్యారు. నిందితులను కఠినంగా శిక్షించాలని సూచించారు. శాంతిభద్రతల పరిరక్షణలో ఎంతటివారినైనా ఉపేక్షించేది లేదని తెలిపారు.

అవినీతిపై సమగ్ర విచారణ జరిపిస్తాం

అమరచింత మున్సిపాలిటీలో అవినీతికి పాల్పడిన వారిపై ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది : పిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి, కేశం నాగరాజుగౌడ్

అమరచింత జూన్ 15 ప్రభాతవార్త : అమరచింత మున్సిపాలిటీలో జరిగిన అవినీతి పై సమగ్ర విచారణ జరిపి అవినీతి పాల్పడిన వారిపై ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని పీసీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి, కేశం నాగరాజుగౌడ్ అన్నారు. శనివారం అమరచింత మున్సిపల్ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డిసిసి జిల్లా కార్యదర్శి, అయూబ్‌ఖాన్ తో కలిసి పిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి కేశం నాగరాజుగౌడ్ మాట్లాడుతూ, పట్టణంలో హరితవనం పనులలో 64 లక్షలు నిధులతో మొక్కలు నాటిన పట్టణంలో హరితహరం మొక్కలు ఎక్కడ 60 మొక్కలు కనబడడం లేదని ఆయన ఎద్దేవా చేశారు. అలాగే పట్టణంలో డివైడర్ ఏర్పాటు చేయాలని లక్ష్యంతో ప్రభుత్వం 45 లక్షలు నిధులు మంజూరు చేస్తే డివైడర్ పనులు నాణ్యత లేక డివైడర్ శిథిల వ్యవస్థకు చేరుకుందని కాంట్రాక్టర్, ఏఈ, మున్సిపల్ కమిషనర్, మున్సిపల్ ఆయన అన్నారు. మున్సిపాలిటికి కార్యాలయం పనుల కోసం ప్రభుత్వం

మాట్లాడుతున్న పిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి కేశం నాగరాజుగౌడ్

30 లక్షల నిధులు మంజూరు చేస్తే పాలక సభ్యులు తీర్మానం చేసి టెండర్ ద్వారా మున్సిపల్ కార్యాలయం పనులు చేపడతామని మున్సిపల్ చైర్పర్సన్ మంగమ్మ కు కౌన్సిల్ సభ్యులు తార్మానం చేస్తే కౌన్సిల్ సభ్యులకు తెలియకుండా టెండర్ లేకుండా కాంట్రాక్టు పద్ధతిలో మున్సిపల్ కార్యాలయం పిటసి ఊడిపోవడం విచారకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మున్సిపాలిటీలో చెత్తాచెదారం సేకరించడం కోసం రెండు ట్రాక్టర్లు, రెండు ఆటోలకు డిజిల్ ఖర్చులు 25 లక్షలు నిధులు డ్రా చేశారని అలాగే 2021 నుండి 23 వరకు 44 లక్షలు జెసిబి, డోజర్ తో పనులు చేశామని రికార్డులో ఉన్నాయని పట్టణంలో జెసిబితో జరిగిన పనులు నామ మాత్రమేనని ఆయన అన్నారు. అలాగే పట్టణంలో గత పాలకులు ప్రభుత్వ మైనార్టీల భూములను కబ్జా చేశారని వాటిపై విచారణ జరిపి భూ కబ్జాకు పాల్పడిన వారిపై కఠిన మున్సిపాలిటీలో జరిగిన అవినితిపై మునన్సిపల్ శాఖ మంత్రి కి , జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసి స్పెషల్ ఆఫీసర్ తో విచారణ జరిపిస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు, అరుణ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, కేజీ మహేందర్ రెడ్డి, పి విష్ణు, ఏకే వెంకటేశ్వర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మన్యంకొండలో ఎంపీ అరుణమ్మ పూజలు

మన్యంకొండలో ఎంపీకి సత్కరిస్తున్న చైర్మన్ అళహరి మధుసూధన్‌కుమార్

దేవరకద్ర,జూన్15 ప్రభాతవార్త: మన్యంకొండ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి వారిని శనివారం యంపీ డీకే అరుణమ్మ ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా దేవాలయం వద్ద యంపీని ఆలయమర్యాదలతో పూర్ణకుంభం తో అర్చకులు ఘనంగా స్వాగతం పలికారు.ఈ సందర్భంగా యంపీ మాట్లాడుతూ స్వామి వారి ఆశిస్సులు జిల్లా ప్రజలపై ఎల్లప్పుడు ఉండా లన్నారు.ఈ సందర్భంగా యంపీ స్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు నిర్వహించి పూజలు చేశారు.యంపీగా గెలచి మొదటిసారి మన్యంకొండకు వచ్చిన సందర్భంగా యంపీని దేవస్థాన ం చైర్మెన్ అళహరి మధుసూధన్‌కుమార్ స్వామి వారి శేషవస్త్రంతో సత్కరించారు.దేవస్థానం విశిష్ఠతను ఆయన యంపీకి వివరించారు.ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈఒ శ్రీనివాసరాజు,బీజేపి పార్టీ రాష్ట్ర నాయకురాలు పద్మజారెడ్డి,జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి,దేవరకద్ర నియోజకవర్గ ఇంచార్జి కొండ ప్రశాం త్‌రెడ్డి,దేవరకద్ర మండలం పార్టీ అధ్యక్షుడు కృష్ణంరాజు,జిల్లా కార్యదర్శి కొత్తకాపు నారాయణరెడ్డి,కొండ అనిల్‌కుమార్‌రెడ్డిలతో పాటు పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఆర్‌అండ్‌బి ఈఈని కలిసిన మున్సిపల్ చైర్మన్

భూత్పూర్,జూన్ 15,ప్రభాతవార్త: భూత్పూర్ మున్సిపల్ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్,మూడో వార్డు కౌన్సిలర్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ తూము శ్రీనివాస్‌రెడ్డి,బాదేపల్లి మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ సత్తూర్ నారా యణగౌడ్, మాజీ ఎంపిటీసీ మేకల సత్యనారాయణలు శనివారం జిల్లా ఆర్‌అండ్‌బి ఈఈ శ్రావణ్ ప్రకాష్‌ను కలిసి భూత్పూర్ -నాగర్‌కర్నూల్ రోడ్‌లో ఉన్న భూత్పూర్-గోప్లాపూర్ మధ్య ఉన్న రోడ్‌పై కోర్టు కేసును సాధ్యమైనంత తొందరగా పరిష్కరింపజేసి అధ్వాన్నంగా ఉన్న రోడ్డు మర మ్మత్తు పనులు చేపట్టాలని ఈఈని కోరారు.స్పందించిన ఈఈ కోర్టు కేసునుపరిష్కరింప జేసేందుకు తన వంతు కృషిచేస్తానని హామి ఇచ్చినట్లు మున్సిపల్ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్ తెలిపారు.

మత్స్య సహకార రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్‌గా ముదిరాజ్ కులానికి చెందిన వ్యక్తిని నియమించాలి

రాజమౌళి, ముదిరాజ్ నాయకులు

కొత్తకోట జూన్15 ప్రభాతవార్త: రాష్ట్ర మత్స్య సహకార సంస్థ కార్పొరేషన్ చైర్మన్ ముదిరాజ్ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తిని నియమించా లని కొత్తకోట మండల ముదిరాజు నాయకులు రాజమౌళి ముదిరాజ్ డిమాండ్ చేశారు శనివారం అయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న 5 వేల చేవల సహకార సంఘా ల్లో నాలుగు వేల ముడు వందలకు పైగా సంఘా ల్లో ముదిరాజులే ఉన్నారని తెలిపారు. కేవలం 700 సంఘాలు కలిగిన బెస్తవారిని చైర్మన్‌గా నియ మించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ముదిరాజ్ వర్గానికి చెందిన వ్యక్తిని రాష్ట్ర అధ్యక్షుడిగా నియమించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అన్ని రంగాల్లో ముదిరాజులకు అన్యా యం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.మత్స్యకార సంస్థలో ముదిరాజులకు సమాచిత స్థానం కల్పించి న్యాయం చేయాలని కోరారు.

మైనారిటీ గురుకుల పాఠశాలు, కళాశాలలకు నిత్యావసర సరుకుల రవాణాకు దరఖాస్తుల ఆహ్వానం

గద్వాల ప్రతినిధి జూన్15 ప్రభాతవార్త: 2024-25 విద్యా సంవత్స రానికి గాను జిల్లాలోని మైనారిటీస్ రెసిడెన్షియల్ గురుకుల పాఠశాలలు, జూనియర్ కళాశాలలకు అవసరమైన కిరాణం వస్తువులు, కూరగాయలు, పండ్లు, పాలు, గుడ్లు, చికెన్ సరఫరా చేయుటకు ఐడిఓసిలోని తమ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవచ్చని జిల్లా మైనారిటీస్ సంక్షేమ శాఖ అధికారి ప్రసాదరావు ఒక ప్రకటనలో తెలిపారు. సరుకులు సరఫరా చేసేందుకు నిర్దేశిత లైసెన్స్ పొంది, మూడు సంవత్సరాల సరఫరా అను భవం కలిగిన వారై ఉండాలన్నారు. దరఖాస్తులను సీల్డ్ వేసిన అనంతరం ఈ నెల 18 నుంచి 25లోగా అందజేయాలన్నారు. ఈనెల 26న దరఖాస్తులను ఓపెన్ చేస్తామని, మరిన్ని వివరాలకు 7013032567 నెంబర్‌లో సంప్రదించవచ్చని ఆయన పేర్కొన్నారు.

ఫిర్యాదుల సెంటర్‌ను ప్రారంభించండి

ఆత్మకూర్ జూన్15 ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రకటించేటువంటి ఆరు గ్యారెంటీల అమలు పథకాన్ని కోసం మున్సిపల్ కేంద్రమైన ఆత్మకూరు పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో ఫిర్యా దుల సెంటర్‌ను ప్రారంభించాలని పలువురు విజ్ఞప్తి చేస్తున్నారు రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను అమలు చేసే కార్యక్రమంలో భాగంగా గడచిన కొద్ది నెలలుగా ఎన్నికల కోడ్ అమలులో ఉన్న నేపథ్యంలో కొన్ని గ్యారెంటీలు అమలు చేయడంలో దాస్తారు జరిగిన విషయాన్ని ప్రజలు గుర్తిస్తున్నారని ప్రస్తుతం దేశవ్యాప్తంగా ఎన్నికల కోడ్ ఎత్తివేసిన సందర్భంగా ఆత్మకూరు మున్సిపల్ కార్యాలయంలో కూడా ఫిర్యాదులు నెంటర్‌ను ప్రారంభించాలంటూ పలువురు పట్టణానికి చెందిన ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఇప్పటికే గృహ జ్యోతి పథకం కింద పలు నియోజకవర్గంలో జీరో బిల్లు అందజేస్తున్నప్పటికి ఉమ్మడి మండలమైన ఆత్మకూరు అమరచింత పట్టణాలలో మాత్రం ఇప్ప టికి జీరో బిల్లులు అందక వినియోగదారులు ప్రజలు ఆందోళనకు ఉగ్రవు తున్నారనిపట్టణ ప్రజలువాపోతున్నారు మున్సిపల్ కమిషనర్ మున్సిపల్ చైర్‌పర్సన్ ఇప్పటికైనా స్పందించి మున్సిపల్ కేంద్ర కార్యాలయంలో ఆరుగ్యారేంటీల అమలు కోసం ఫిర్యాదలు సెంటర్‌ను ప్రారంభించాలని పలువురు విజ్ఞప్తి చేస్తున్నారు.

ఘనంగా ఉప ముఖ్యమంత్రి జన్మదినోత్సవం

ఆత్మకూర్ జూన్ 15 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క జన్మదిన వేడుకలను పురస్కరించుకొని శనివారం ఆత్మకూరు మండల కేంద్రంలో మఖ్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి నేతృ త్వంలో ఘనంగా జన్మదిన వేడుకలను జరుపుకున్నారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీహరి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సర్వతో ముఖ్యమంత్రి బట్టి బట్టి విక్రమార్క రాష్ట్రాన్ని అగ్ర భాగాన్ని నిలిపేందుకు శక్తివంతం లేకుండా కృషి చేస్తున్నాడని కొనియాడారు గత పది సంవత్సరాలలో నాశనమైన తెలంగాణను పునర్విచేందుకుగాను రాష్ట్ర ముఖ్యమంత్రి ఉప ముఖ్యమంత్రిలు తెలంగాణ అభివృద్ధి కోసం చేస్తున్న ప్రయత్నాలకు రాష్ట్ర ప్రజలు సంపూర్ణ సహకారాలు అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు అనం తరం ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క జన్మదిన వేడుకలను పురస్క రించుకొని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ప్రత్యేకంగా తయారుచేసిన కేకును కట్ చేశారు ఈ కార్యక్రమంలో మక్త నియోజకవర్గ నాయకులు గంగాధర్

బట్టి విక్రమార్క జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే

ఎల్లవేళలా కార్యకర్తలకు అండగా ఉంటా

●మఖ్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ●మృతిడి కుటుంబసభ్యులకు ఎమ్మెల్యే పరామర్శ

ఆత్మకూర్ జూన్ 15 ప్రభతవార్త: మఖ్తల్ నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు తాను ఎల్లవేళలా అందుబాటులో ఉండి అన్ని రకాలుగా ఆదుకునేందుకు సిద్ధంగా ఉన్నామని మఖ్తల్ నియోజకవర్గ శాసనసభ్యులు వాకిటి శ్రీహరి అన్నారు శనివారం రోజు మండలంలోని గుంటుపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బుచ్చన్న మరణించిన విష యాన్ని తెలుసుకొని ఎమ్మెల్యే తక్షణమే గ్రామానికి చేరుకుని మృతి కుటుం బ సభ్యులను పరామర్శించి ఓదార్చారు అనంతరం మృతిని కుటుంబానికి ఎమ్మెల్యే స్వయంగా ఆర్థిక సహాయం చేశారు కాంగ్రెస్ పార్టీ కోసం పని చేసిన కార్యకర్తలను అన్ని విధాల ఆదుకునేందుకు ఎల్లవేళలా అందు బాటులో ఉంటానని ఎమ్మెల్యే అన్నారు ఆ తర్వాత ఆత్మకూరు మండల కేంద్రంలో ఒకరు మరణించిన విషయాన్ని తెలుసుకున్న ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి వారి కుటుంబానికి వెళ్లి ధైర్యంగా ఉండాలని భరోసా ఇచ్చారు ఎమ్మెల్యే వెంబడి కల్లుగీత పరిశ్రమక సంఘం రాష్ట్ర చైర్మన్ నాగరాజుగౌడ్ మఖ్తల్ నియోజకవర్గం తులసిరాజు యాదవ్ పరమేష్ రహమతుల్లా

కాంగ్రెస్ కార్యకర్త భౌతికకాయానికి నివాళులర్పిస్తున్న మఖ్తల్ ఎమ్మెల్యే

వనపర్తి కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు నల్లగొండ శ్రీనివాసులు ఎస్.టి.డి శ్రీనివాసులు గడ్డం శ్రీనివాస్ యాదవ్ తదితరులతో పాటుగా నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో ఉన్నారు.

ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలి

సీనియర్ సిటిజన్ ఫోరం అధ్యక్షుడు కె మోహన్ రావు

గద్వాల ప్రతినిధి జూన్ 15 ప్రభాతవార్త: పాఠశాలలను బలోపేతం చేసి, ప్రైవేట్ పాఠశాలలో అధిక ఫీజులను నియంత్రించాలని కోరుతూ సీనియర్ సిటిజన్ ఫోరం అధ్యక్షుడు మోమన్ రావు జడ్పిచైర్మన్ సరిత తిరుపతయ్య కు వినతిపత్రం అందజేశారు. కార్పోరేట్ పాఠశాలలో విద్యార్థులకు ఒత్తిడి విద్య అందిస్తూ , విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్నారు అన్నా రు. కార్పోరేట్ పాఠశాలలో మానసిక ఉల్లాసం కోరకు క్రీడా మైదానాలు, వ్యాయామ ఉపాధ్యాయులను నియమించాలన్నారు.మానసికంగా ఉలా సం కలిగించే విధంగా ఆర్ట్ వ్యాయామం, క్రీడలు, ఇవన్నీ కూడా అందిం చే విధంగా విద్యను ప్రసాదించాలే, తప్పకేవలం ఒత్తిడి విద్య అందించి మార్కులే లక్ష్యంగా విద్యను అందించే ద్వారా మానసికోల్లాసం లేదని, మానసికంగా అభివృద్ధి కావడం లేదని విద్యార్థుల భవిష్యత్తు నాశనం అవు తుందన్నారు. పేరంట్స్ కమిటీ ఏర్పాటు చేయాలన్నారు. జిల్లా విద్యాశాఖ అధికారులు నెలకు ఒక్కసారైనా ఈ పాఠశాలను సందర్శించాలన్నారు. నెలకు ఒక్కసారైనా విద్యకు సంబంధించిన సైకలజిస్టుల ద్వారా వెను కుబడిన విద్యర్థులకు కౌన్సిలింగ్ ఇవ్వాలి. మానసికంగా శారీరకంగా విద్యార్థులు అభివృద్ధి చెందడానికి వైద్యులు సలహాలు సూచనలు ఇప్పించా లన్నారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి పేరెంట్స్ మీటింగ్ ఏర్పాటు చేయాలన్నారు. తరగతి గదిలో విద్యార్థుల సంఖ్య. 33 కు నుంచి ఉండ

జడ్పిచైర్మన్‌కు వినతిపత్రం ఇస్తున్న మోహన్‌రావు

రాదు పాఠశాలలో తరగతి గదులు స్వచ్ఛమైన మౌళిక వసతులు కల్పించా లన్నారు. వ్యాయామం ఉపాధ్యాయులను క్రాఫ్ట్ టీచర్లను నియనించాలి ప్రతిరోజు ఉదయము యోగ క్లాసులు నిర్వహించే విధంగా చర్యలు తీసుకో వాలని ఈ విధంగా చర్యలు తీసుకోని కార్పోరేట్ పాఠశాలను నియంత్రిం చాల్సిందిగా కోరుతున్నారు. సీనియర్ సిటిజన్ ఫోరం అధ్యక్షుడుకే మోహన్‌రావు ఆధ్వర్యంలో వెంకట్ స్వామిమాచర్ల లత్తిపురం వెంకట్రా మిరెడ్డి మాజీ మార్కెట్ చైర్మన్ పూడూరు ఈశ్వర్ వెంకటన్న, ధరూర్ మండలంరాము సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఈ సందర్భంగా వినతి పత్రంఇవ్వగా వారుఅనగా జడ్పిచైర్మన్‌సరిత తిరుపతయ్య, సానుకూలంగా స్పందించి ఈ విషయాలపై తగు చర్యలు తీసుకుంటామని తెలియజేశారు.

భారత్ మాల రైతాంగానికి నష్టపరిహారాన్ని పెంచి ఇవ్వాలి

గద్వాల ప్రతినిధి జూన్ 15 ప్రభాతవార్త: భారత్ మాల రోడ్డు నిర్మాణంలో భూములు కోల్పోయిన రైతులకు రెండవ అవార్డు ప్రకారం అర్బిట్రెషన్ నష్టపరిహారం పెంచి ఇవ్వాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఏ వెంకటస్వామి, రైతులు డిమాండ్ చేశారు. శనివారం వివిధ మండలాల నుంచి వచ్చిన బాధిత రైతులతో కలిసి కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జోగులాంబ గద్వాల జిలా లో భారత్ మాల రోడ్డు నిర్మాణం కోసం ఆరు మండలాల పరిధిలో 19 గ్రామాల నుండి మొదటి విడతలో 774.514 ఎకరాలు రెండవ విడతలో 32.530 ఎక రాల భూమిని సేకరించారని అన్నారు. రైతు జీవనాధా రమైన భూమిని సేకరించినప్పుడు అధికారులు బాధ్యతాయుతంగా, చట ప్రకారం వ్యవహా రించలేదని విమర్శించారు. 2013 భూసేకరణ చట్టం ప్రకారం అనుగుణంగా భూసేకరణ జరగలేదని అన్నారు. భూములు కోల్పోయిన రైతులకు భూమి కి భూమి, భూమిని ఇచ్చేంత వరకు ప్రత్యా మ్నాయ ఉపాధి, అనేక ప్రయోజనాలు భూసేకరణ చట్టంలో పొందుపరి చారని అన్నారు. అయితే జోగులాంబ గద్వాల జిల్లాలో భూసేకరణ సందర్భంగా చేయడం అన్యాయం అన్నారు. మొదటి విడతలో సేరించిన భూమికి మెట్ట పోలానికి ఎకరాకు 4,82,000 రూపాయలు తరి పొలా నికి ఏకరానికి 7,16000 రూపాయలు ఇచ్చారని, రెండవ విడతలో సేక రించిన భూమికి మెట్ట పొలానికి 11.80.000, రూపాయలు తరిపో లానికి 19.00600 రూపాయలు ఇచ్చారని అన్నారు. కేవలం 9 నెలల కాలంలోనే నష్టపరిహారంలో ఒకే రైతులకు మెట్ట పొలానికి 6,98,000 తేడాతో పరిహారం ఏ విధంగా ఇస్తారని ప్రశ్నించారు. నష్టపరిహారం ఇచ్చే విధానంలో కూడా ఒక్కో రాష్ట్రంలో ఒక్కో జిల్లాలో ఒక్కో విధంగా అధికార యంత్రాంగం వ్యవహరించడం సరైనది కాదన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో



కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న రైతులు, సిపిఎం నాయకులు

అదనపు కలెక్టర్‌కు వినతిపత్రం ఇస్తున్న సిపిఎం నాయకులు, రైతులు

ఎకరానికి 14 లక్షలు మొదటి విడతలో ఇస్తే ఖమ్మం జిల్లాలో 30 లక్షలు ఇచ్చారని, భారత్ మాల రహదారి నిర్మాణం భారతదేశంలో జరుగు తుందని, వేరే దేశాలలో జరగడంలేదని అలాంటప్పుడు రైతులందరికి విధమైన పరిహారం ఇవ్వకుండా ఎందుకు వ్యత్యాసాలు చూపుతున్నారని ప్రశ్నించారు. కావున భూములు కోల్పోయిన రైతులందరికి రెండవ విడత పరిహారం మాదిరిగా పెంచి ఇవ్వాలని, దానిపై అదనంగా 50 శాతం పరిహారం పెంచి ఇవ్వాలని డిమాండ్ చేవారు. అలాగే రైతుల బావులకు, బోర్లకు పైప్ లైన్‌లకు చెట్లకు కూడా చాలామంది రైతులకు పరిహారం ఇవ్వలేదని, వాటికి కూడా పరిహారాన్ని అందజేయాలని డిమాండ్ చేశారు. భారత్ మాల రహదారి నిర్మాణంలో, బ్రిడ్జిలు నిర్మాణం చేసే క్రమంలో ఎత్తు పెంచకుండా తక్కువ ఎత్తులో బ్రిడ్జిలు నిర్మాణం చేపట్టడం వల్ల రైతులరాకపోకలకు వారి వ్యవసాయ ఉత్పత్తుల రవాణాకు తీవ్ర ఆటంకం ఏర్పడిందని, ఆవేదన వ్యక్తం చేశారు.కావున ప్రస్తుతం ఉన్న బ్రిడ్జిలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.భారత్ మాల రహదారి నిర్మాణం జరుగుతున్న పరిసర ప్రాంతాల్లో పంటలు తీవ్ర కాలుష్యం బారిన పడుతు న్నాయని ఆ పంటలకు కూడా నష్టపరిహారాన్ని ఇవ్వాలని డిమాండ్ చేశా రు. భరత్ మాల రహదారి బాధిత రైతులకు నష్టపరిహారాన్ని పెంచేంత వరకు సిపిఎం పార్టీ వారికి అండగా ఉండి పోరాడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జీకే ఈదన్నా, మల్లేష్,సిపిఎం జిల్లా కమిటీ సబ్యులు వివి నరసింహ, ఉప్పేర్ నరసింహ, రైతులులక్ష్మకాంత్‌రెడ్డి, రాజిరెడ్డి, కిష్టన్న, పెదనారాయణ, పరువరాముడు తిమ్మన్న, అనంతరెడ్డి, జమ్మన్న ,ఏం రాజు,నగేష్, చిన్న పరమేష్ ,పెద్ద నరసింహులు ,తాయప్ప, వెంకటన్న తదితరులు పాల్గొన్నారు.

పేదలకు పట్టాలు ఇవ్వకుంటే పోరాటం ఉధృతం చేస్తాం

●సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, జాన్ వెస్లీ

అయరచింత జూన్ 15 ప్రభాతవార్త: అమరచింత మున్సిపల్ కేంద్రంలో దుంపాయి కుంటలో ఇండ్లు లేని పేదలకు పట్టాలు ఇవ్వకుంటే పోరాటం ఉధృతం చేస్తామని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, జాన్‌వెస్లీ ప్రభుత్వాన్ని హెచ్చారించారు. శనివారం అమరచింత మున్సిపల్ కేంద్రం లో దుంపైకుంటలో గుడిసెలు వెసుకున్న లబ్ధిదారుల సమావేశం చేశారు. ఈ సమావేశానికి హాజరై ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం 1997 సంవత్సరంలో ఇండ్లు లేని పేదలకు పట్టాలు ఇచ్చి సంవత్సరాలు గడుస్తున్న ఇప్పటివరకు స్థలాలు చూపడంలేదని ఆయన అన్నారు. అధికా రులు ఇల్లు లేని వారికి సర్వే చేసి కొత్త పట్టాలిస్తామని అనేక మార్లు హామీ లు ఇచ్చిన ఎన్నికల కోడ్ సాకుతో వాయిదాలు వేస్తున్నారని దేశంలో ఎన్నికల కోడ్ ముగిసిందని ఇప్పటికైనా అధికారులు స్పందించి అధికారులు

చేసిన సర్వే ప్రకారం కొత్త పట్టాలు తక్షణమే పంపిణీ చేయాలని ఆయన అధికారులను డిమాండ్ చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించకుంటే సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పోరాటాలను ఉధృతం చేస్తామని ఆయన అధికారులను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయ కులు ఎండి మహమ్మద్, సిపిఎం జిల్లా నాయకులు బి వెంకటేష్, అజయ్, బుచ్చన్న, కురుమన్న, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

రిజర్వాయర్లకు కొనసాగుతున్న ఎత్తిపోత

వరద నీటిని ఎత్తిపోస్తున్న దృశ్యం

మక్తల్, జూన్ 15, ప్రభాతవార్తః కృష్ణానదికి ఎగువన కర్ణాటకలో కురుస్తున్న వర్షాల కారణంగా కొన్ని రోజులుగా జూరాలకు వరద కొనసాగుతున్నది. దీంతో మక్తల్ మండలంలోని చిన్నగోప్లాపూర్ పంప్‌హౌజ్ నుంచి స్థానిక ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి వరదనీటి ఎత్తిపోతను ప్రారంభించారు. గత మూడు రోజులుగా ఒక మోటారు సాయంతో నిరంతరంగా వరద ఎత్తిపోత కొనసాగు తున్నది. జూరాల బ్యాక్ వాటర్ చిన్న గోప్లాపూర్ పంప్ హౌజ్ ద్వారా భూత్పూర్ రిజర్వాయర్‌కు, అలాగే ఖానాపూర్ పంప్‌హౌజ్ నుంచి సంగం బండరిజర్వాయర్‌కు వరద నీటిని ఎత్తపోస్తున్నారు. వరద నీరు ఎత్తిపోయ డంతో రిజర్వాయర్ల రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

21గొర్రెల చోరీ

మక్తల్, జూన్ 15, ప్రభాతవార్తః మక్తల్ మండలంలోని టేకులపల్లి శివారులో 167జాతీయ రహదారి సమీపంలో రాత్రివేళ నిలిపి ఉంచిన గొర్రెల మంద లోనుంచి 21గొర్రెలను గుర్తుతెలియని వ్యక్తులు అపహరించుకు వెళ్లినట్లు గుర్తించారు. మక్తల్ పట్టణంలోని యాదవనగర్‌కు చెందిన సురేష్ గత కొంత కాలంగా గొర్రెలమందను మేపుతూ జీవనం సాగిస్తున్నాడు. ఈక్రమంలో గురువారం రాత్రి దాదాపు 100గొర్రెలను టేకులపల్లి శివారులో నిలిపి ఉంచి అక్కడే నిద్రించారు. అర్ధరాత్రి దాటిన తర్వాత మందలోనుంచి 21గొర్రెలు చోరీకి గురైనట్లు గుర్తించి మక్తల్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

కొండ ప్రశాంత్‌రెడ్డికి ఘన సన్మానం

దేవరకద్ర,జూన్ 15 ప్రభాతవార్త: దేవర కద్ర మండలం చిన్నరాజమూరులో శని వారం బిజేపి దేవరకద్ర నియోజకవర్గ ఇంచార్జి కొండ ప్రశాంత్‌రెడ్డిని పార్టీ నాయకులు,కార్యకర్తలు ఘనంగా సన్మా నించారు.పూలమాలలు వేసి శాలువాల తో సత్కరించారు.ఈ సందర్భంగా అంజనేయస్వామివారికి కొండ ప్రశాం త్‌రెడ్డి పార్టీ నాయకులు,కార్యకర్తలతో కలసి ప్రత్యేక పూజలు చేశారు.అభిషే కాలు, అర్చనలు నిర్వహించారు.దేవస్థానం అర్చకులు ప్రశాంత్‌రెడ్డిపై అక్షిం తలు చల్లి ఆశిర్వచనం పలికారు.ఈ కార్యక్రమంలో దేవరకద్ర మండలం పార్టీ అధ్యక్షుడు కృష్ణంరాజు,జిల్లా కార్యదర్శి కొత్తకాపు నారాయణరెడ్డి,కొండ అనిల్ కుమార్‌రెడ్డి,రాచాల రాజు,రాజు,చంటి,వీరేశ్,అంజి,మణిదీప్‌లతో పాటు పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు దుస్తుల పంపిణీ

విద్యార్థులకు దుస్తులు పంపిణీ చేస్తున్న ఎంపీటీసీ

కొత్తకోట జూన్15 ప్రభాతవార్త: కొత్తకోట మండలం పామాపురం గ్రామం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు పుస్తకాలు, స్కూల్ యూనిఫాం గ్రామ యంపిటిసి లక్ష్మి గోవిందు, గెజిటెడ్ హేడ్ మాస్టర్ జి. రవి కుమార్‌లు విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ విద్యార్థులు మంచి చదువులు చదువుకొని తల్లిదండ్రులకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలలో అన్ని వసతులతో కూడిన విద్య బోదన ఉంటుందని దీనిని ప్రతి విద్యార్థి సద్వినియోగం చేసుకొని ఉన్నతంగా ఎదగాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘం అధ్యక్షురాలు చంద్రమ్మ, ఉపాధ్యా యులు శేఖర్, వెంకట్రాములు, చంద్రమౌళి, అనురాధ, రాంచందర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

అమరచింత జూన్15 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సహకారంతో ప్రజా సంక్షేమమే ప్రభుత్వం ముందుకు వెళు తుందని మఖ్తల్ ఎమ్మెల్యే, వాకిటి శ్రీహరి అన్నారు. శనివారం అమరచింత మండల తాహసిల్దార్ కార్యాల ఆవరణలో మండలానికి సంబంధించిన కళ్యా ణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను లబ్దిదారులకు పంపిణీ చేశారు ఈ సందర్భంగా మఖ్తల్ ఎమ్మెల్యే, వాకిటి శ్రీహరి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభు

నేషనల్ స్కాలర్షిప్‌కు వీపనగండ్ల జడ్పీహెచ్ఎస్ విద్యార్థుల ఎంపిక

స్కాలర్షిప్‌కు ఎంపికైనా విద్యార్థులను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

వీపనంగడ్ల జూన్ 15 ప్రభాతవార్త: జిల్లా పరిషత్ ఉన్నత ఉన్నత పాఠశాల వీపనగండ్ల విద్యార్థుల (ఎన్ఎంఎంఎస్) స్కాలర్షిప్‌కు ఎంపిక అయినట్లు ఎంఆర్‌సి కాంప్లెక్స్ హెడ్మాస్టర్ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు ఈ సందర్భంగా ఆయన శనివారం నాడు మాట్లాడుతూ ఈ విద్యా సంవత్సరం నేషనల్ మీన్స్ మెరిట్ స్కాలర్షిప్ ఫలితాలలో వీపనగండ్ల బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థుల ముగ్గురు ఎంపిక కావడం జరిగింది అని అన్నారు. మండలంలోని ఈ స్కాలర్షిప్ పొందిన ఏకైక పాఠశాలగా నిలిచింది. అని తెలిపారు వనపర్తి జిల్లా నందు 43 మంది విద్యార్థులకు ఈ స్కాలర్షిప్ పొందగా అందులో ఈ పాఠశాల విద్యార్థులు మంచి ప్రతిభ కనబరిచిన గౌతమ్ చక్రి, అభిషేక్, జోష్ణ (ముగ్గురు)ఎంపిక కావడం జరిగింది అని అన్నారు అదే సందర్భంగా పాఠశాల ఇన్చార్జి హెడ్మాస్టర్ ఏ శ్రీనివాస్‌రెడ్డి విద్యార్థులకు ప్రోత్సహించి ఈ స్కాలర్ షిప్ ఎంపిక చేసినందుకు ఉపాధ్యాయులను, విద్యార్థులను అభినందించారు. ఈ స్కాలర్షిప్ పొందిన విద్యార్థులకు 9వ తరగతి నుండి 12వ తరగతి వరకు ప్రతి సంవత్సరం ఒక్కొక్క విద్యార్థి 12 వేల రూపాయలను కేంద్ర ప్రభుత్వం నుంచి నేరుగా వారి అకౌంట్ నందు జమ చేయబడును మొత్తంగా ఒక్కొక్క విద్యార్థి 48 వేలరూపాయలు స్కాలర్షిప్‌ను పొందుతారు. ఈ సౌకర్యం కేవలం ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు మాత్రమే ఉంటుంది అందుకే ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పించినట్లు అయితే ఉచిత పుస్తకాలు, దుస్తులు,మధ్యాహ్న భోజనం,నోట్ పుస్తకాలు సకల సౌకర్యాలతో విలసిల్లుతున్న ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పించవలసిందిగా ఈ సందర్భంగా ఇంచార్జ్ హెడ్మాస్టర్ విద్యార్థుల తల్లిదండ్రులను కోరినారు. ఈ కార్యక్రమంలోపాఠశాల ఉపాధ్యాయులు మహేశ్వర్, బాలు, మౌలానా, శేఖర్ నాయుడు, సిఆర్పి వెంకటేష్ పాల్గొని విద్యార్థులు అభినందించారు.

కేంద్ర క్యాబినెట్‌లో ముస్లింలకు ప్రాతినిధ్యం ఇవ్వాలి

కాంగ్రెస్ సీనియర్ నేత హనీఫ్ అహ్మద్

గద్వాల ప్రతినిధి జూన్ 15 ప్రభాతవార్త: కేంద్ర క్యాబినెట్ లో ముస్లిం మైనారిటీలకు ప్రాతినిధ్యం కల్పించాలని, కాంగ్రెస్ సీనియర్ నేత హనీఫ్ అహ్మద్ డిమాండ్ చేశారు. సబ్ కా సాత్ సబ్ కా వికాస్ అంటూ ఢాంబికాలు పలికిన పలుకులు ఆచరణలో ఏమయ్యాయని ప్రశ్నించారు. ఈ మేరకు శనివారం మీడియాతో మాట్లాడుతూ ముస్లిం మైనారిటీలకు ప్రాతినిధ్యం లేని తొలి క్యాబినెట్ ఇదేనని, 14 నుండి 16 % శాతం ఉన్న ముస్లిం సామాజిక వర్గాన్ని మంత్రి వర్గంలోకి తీసుకోక పోవడం దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు. దేశ వ్యాప్తంగా ముస్లిం మైనారిటీల సమ్యల పై క్యాబినెట్ లో ఎవరు ప్రాతినిధ్యం వహిస్తారని ఈ సందర్భంగా ఆయన ప్రశ్నించారు. దేశంలో 1952 నుండి ఎన్నికలు జరుగుతుందన్నాయని, ప్రతి క్యాబినెట్ లోనూ ముస్లిం మైనారిటీలకు ప్రాతినిధ్యం లభించిందని తెలిపారు. ముస్లిం మైనారిటీల పై రాజకీయ కక్ష సాధింపులో భాగంగాప్రస్తుత పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. దేశ స్వాతంత్ర్యం కోసం వీరోచితంగా పోరాడి ప్రాణాలను పణంగా పెట్టిన మూల వాసులకు క్యాబినెట్ లో ప్రాతినిధ్యం లేక పోవడం భారత ప్రజాస్వామ్య వ్యవస్థ కు ఒక మాయనిమచ్చ అని పేర్కొన్నారు.ఎఫ్‌డీఐల కోసంఅరబ్ దేశాల అధినేతల ముందు సాగిలబడే అదే సమయంలో ఇక్కడి ముస్లిం మైనారిటీల ను, సమస్యలను,ఆకలిని, దారిద్ర్యాన్ని విస్మరించడంశోచనీయంఅన్నారు. ఈ దేశంలోని ముస్లింల స్థితిగతుల పై రంగనాథ్ మిశ్రా కమిషన్ సహా అనేక కమిటీలు, కమిషన్లు నివేదికలు ఇచ్చాయని, పరిస్థితి దళితుల కన్నా హీనంగా ఉందని సదరు నివేదికలు షషిస్తున్నాయని ఈ సందర్భంగా హనీఫ్‌అహ్మద్ తెలిపారు.

దేవాలయ అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తా

-ఐక్యత ఫౌండేషన్ ఛైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి

దేవాలయ నిర్మాణ పనులను పరిశీలిస్తున్న ఐక్యత ఫౌండేషన్ ఛైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి

వెల్దండ, జూన్ 15 ప్రభాతవార్త: దేవాలయ అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని, నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తానని ఐక్యత ఫౌండేషన్ ఛైర్మన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి పేర్కొన్నారు.వెల్దండ మండలం పోతేపల్లి, పోచమ్మగడ్డ తండాల్లో శనివారం ఐక్యత ఫౌండేషన్‌ఛైర్మన్, కాంగ్రెస్‌పార్టీ నాయకులు సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి పర్యటించారు. పోతేపల్లి గ్రామంలో గ్రామ మాజీ సర్పంచ్ వావిళ్ల వెంకటమ్మతో కలిసి నిర్మాణంలో ఉన్న దేవాలయాన్ని సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి సందర్శించి దేవాలయాభివృద్ధి నిర్మాణానికి పూర్తి సహకారాలు అందిస్తానన్నారు. అదే విధంగా సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డిని గ్రామస్తులు శాలువాలతో ఘనంగా సన్మానించారు.అదే విధంగా గ్రామంలో శుద్దజలాల కేంద్రాన్ని ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు.కార్యక్రమంలోకాడూరాంనాయక్, ఠాక్యనాయక్, లక్ష్మణ్, అజీజ్, తానేష్, కిరణ్, తుకారం, బాలు, విజయ్ తదితరులు ఉన్నారు.

సకాలంలో పాల బిల్లులు మంజూరు చేయించాలని ఎమ్మెల్యేకు వినతి

ఎమ్మెల్యేకు వినతి పత్రం అందిస్తున్న పాడి రైతులు

కల్వకుర్తి, జూన్ 15 ప్రభాతవార్త: కల్వకుర్తి పాల కేంద్ర పరిధిలోని పాడి రైతులు పాల బిల్లులు సకాలంలో రావడం లేదని, ప్రభుత్వంతో మాట్లాడి రైతులకు సకాలంలో మంజూరయ్యేలా చూడాలని శనివారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యేకసిరెడ్డి నారయణరెడ్డినిపాడి రైతులుశ్రీనివాసులు,శేఖర్ రెడ్డి,ప్రశాంత్, శ్యాంసుందర్‌రెడ్డిలు కలిసి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విజయ డైరీకి దానా,మందులు సరఫరా చేయడం లేదని,ఐదు సంవత్సరాల నుంచి లీటరకు రూ.4ల ప్రొత్సాహం అందించడం లేదనిఎమ్మెల్యేతో వాపోయారు.ఎమ్మెల్యే చొరవ తీసుకొని పాడిరైతుల సమస్యలపై విజయ డైరీవాళ్లతో మాట్లాడి సమస్యలు పరిష్కరించాలని కోరారు.

నివాళులర్పించిన అలంపూర్ ఎమ్మెల్యే

ఇటిక్యాల జూన్ 15 ప్రభాతవార్త: మండల పరిధిలోని మునగాల గ్రామానికి చెందిన పోలీస్ ధర్మారెడ్డి అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు గ్రామానికి చెరుకుని మృతుడు ధర్మారెడ్డి భౌతిక కాయానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆ కుటుంబాన్ని ఓదార్చి వారి కుటుంబానికి ఎమ్మెల్యే ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అలాగే జడ్పిటిసి హనుమంతరెడ్డి, భౌతికకాయానికి నివాళులర్పించారు. అంతేకాక చంద్రహాస్ రెడ్డి, ఆచిత్‌రెడ్డి, తిమ్మారెడ్డి, రఘురెడ్డి, తదితరులు నివాళులర్పించారు.

ప్రారంభమైన 2వ విడత ప్రజాపాలన దరఖాస్తులు

జీరో కరెంటు బిల్లు కోసం రెండో విడతలో దరఖాస్తులు

ఇటిక్యాల జూన్15 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలకు అమలు చేసే సంక్షేమ పథకాలను అందించేందుకు అలాగే ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలు 6 గ్యారంటీ పథకాలు అమలు చేసేందుకు గాను మండల పరిషత్ కార్యాలయంలో ప్రజల నుండి 2వ విడత ప్రజాపాలన దరఖాస్తులను స్వీకరిస్తున్నారు. శుక్ర, శనివారం 2 రోజుల పాటు మండల పరిషత్ కార్యాలయంలో ప్రజాపాలన దరఖాస్తులు తీసుకుంటుండగా మొదటిరోజు 11 రెండవ రోజు 11 చొప్పున గృహ జ్యోతి పథకం కింద కరెంటు జీరో బిల్లులు రావడం లేదని బిల్లులు కట్టాలని వస్తున్నాయని అలాంటి వారు ప్రజాపాలన రెండవ విడలో దరఖాస్తులు చేసుకుంటున్నారని ఎంపీడీవో మహ్మద్ హజూర్ మోహియుద్దిన్ తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే గ్రామాలలో నే ప్రజాపాలన దరఖాస్తులను సంక్షేమ పథకాలు అమలు కోసం ప్రజల నుండి స్వీకరించింది. స్థానిక సంస్థల ఎన్నికల కోడ్ పార్లమెంటు ఎన్నికల కోడ్ ఉండడంతో గ్యారెంటీ పథకాలు అమలు కాలేదు. దీంతో అన్ని ఎన్నికల కోడ్ ముగిసిన అనంతరం రాష్ట్ర ప్రభుత్వం జిల్లా కలెక్టర్లకు మరోసారి

మండల పరిషత్ కార్యాలయంలో రెండవ విడత ప్రజాపాలన దరఖాస్తులను తీసుకుంటున్న ఎంపీడీవో

ప్రజాపాలన దరఖాస్తులను స్వీకరించేందుకు ఆదేశాలు ఇవ్వగా జిల్లా కలెక్టర్ జెడ్పి సీఈఓ కు ఆదేశాలు ఇవ్వడంతో శుక్రవారం నుండి మండల పరిషత్ కార్యాలయంలో రెండవ విడత ప్రజాపాలన దరఖాస్తులు తీసుకోవడం జరుగుతుందని ఎంపీడీవో తెలిపారు.

మల్దకల మండల టాపర్లకు నగదు పారితోషం

గద్వాల ప్రతినిధి జూన్ 15 ప్రభాతవార్త: చదువు పేదరికాన్ని రూపుమాపి ,సమాజంలో గౌరవాన్ని పెంచుతుందని కాంగ్రెస్ నాయకులు, సీడ్ ఆర్గనైజర్ శేషంపల్లి నర్సింహులు అన్నారు. విద్యార్థులు సమయాన్ని వృదాచేయకుండ-తల్లిదండ్రులు ఆశయాలను, కళలను నెరవేర్చాలన్నారు. శనివారం మల్దకల్ మండల కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఉపాధ్యాయుడు పాల్వాయి లక్ష్మీనారాయణ అధ్యక్షత వహించారు. మల్దకల్ మండల 10 వ తరగతిలో అత్యున్నత మార్కులు 10/10సాధించిన విద్యార్థులు, మండల టాపర్లకు విద్యా ప్రదాత శేషంపల్లి నర్సింహులు చేతుల మీదగా మొదటి బహుమతి పాల్వాయి భాను ప్రియ 9.0 ఎనిమిదివేలు, అమర వాయి భారతి 9.0 ఎనిమిదివేలు, అమరవాయి బహుమతి మల్దకల్ కేజీబివి పాఠశాల జి.మౌనిక 8.8 గ్రేడ్ 5000 వేలు, నాల్గన బహుమతి బూడిది అందజేసి,శాలువాతో పాటుగా పూలమాలలతో విద్యార్థిని విద్యార్థులను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో విద్యా ప్రదాత శేషంపల్లి నర్సింహులు మాట్లాడుతూ విద్యలేనివాడు వింత పశువు అన్నట్లుగా సమాజంలో చదువులేనివాడు కూడా సమాజాన్ని ఈడడం కష్టతరం అన్నారు. కాబట్టి విద్యార్థులు చదువుపై శ్రద్ద వహించి భవిష్యత్తుకు పునాది వేసుకోవాలని అన్నారు. చదువు సమాజంలో ఎవరితో ఎలా నెగ్గాలే గొప్ప సంస్కారాన్ని నేర్పుతుందని అన్నారు. విద్యార్థులు ఎంత పెద్ద చదువులు చదివిన కానీ సంస్కారం లేకపోతే వృదా అని అన్నారు. మన తల్లిదండ్రులు మాలాంటి కష్టాలు బాధలు పడకుడదనే ఉద్దేశంతో మిమ్మల్నిచదివిస్తున్న సమయంలో విద్యార్థులు సమయాన్ని వృదాచేయకుండా, చెడు వ్యసనాలకు బానిస కాకుండా కష్టపడి చదువుకొని భోధన నేర్పిన గురువులకు, తల్లిదండ్రులు మంచి పేరు తీసుకురావాలని పిలుపుని

పదో తరగతి టాపర్లకు నగదు పారితోషికాన్ని ఇస్తున్న శేషంపల్లి నర్సింహులు

చ్చారు. అదేవిధంగా మల్దకల్ మండల ఎంయిఓ సురేష్ మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు 20 ఏళ్ల కష్టపడి చదవినట్లైతే, 80ఏళ్ల సుఖంగా బ్రతకొచ్చన్నారు. ప్రస్తుత సమాజంలో చదువే ముఖ్యం, రెగ్యులర్ గా బడికి వస్తే చదువులో కష్టమనేది వుండదన్నారు. ప్రభుత్వం లక్షలు పోసి విద్యార్థులను చదువుకోవాలని అన్ని విధాల ఖర్చు పెడుతున్నదన్నారు. శేషంపల్లినర్సింహులు లాంటి వ్యక్తులు విద్యార్థులను ప్రోత్సాహించడానికి ముందుకు రావాలన్నారు. కాబట్టి సమయాన్నివృధా చేయకుండా కష్ట పడి చదువుకోవాలన్నారు.విద్యార్థులందరూ కూడా మహనీయులు మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం లాంటి వారిని ఆదర్శంగా తీసుకోవాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంలు నరేష్, నరసింహస్వామి, కస్తుర్భా గాంధీ పాఠశాల ఎస్ఓ విజయ లక్ష్మి, రిటైరడ్డు ఎంఈఓ స్వామి, పోస్టు ఆఫీస్ రిటైర్డు బాల్‌రాజు, క్రాంతి కుమార్, లక్ష్మినారాయణ,జాకీర్ హుస్సేన్,షకీల్, ఆయా గ్రామాల పాఠశాలల ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

గ్రామాలలో కొనసాగుతున్న మిషన్ భగీరథ సర్వే

ఇటిక్యాల జూన్ 15 ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు మండల పరిధిలోని అన్ని గ్రామ పంచాయితీలు వాటి పరిధిలోని గ్రామాలలో మిషన్ భగీరథ శాఖ అధికారులు అలాగే పంచాయితీ కార్యదర్శులు ఆధ్వర్యంలో గ్రామాలలో మిషన్ భగీరథ నల్ల కనెక్షన్లు పై సర్వే చేపట్టారు. మండలంలో 11 వేల 949 ఇండ్లు ఉండగా మిషన్ భగీరథ సర్వే ద్వారా ఇప్పటివరకు 5 వేల 3 వందలకు పైగా చిన్న భగీరథ నల్లా కనెక్షన్ లపై ఇంటింటి సర్వే నిర్వహిస్తున్నట్లు ఎంపీఓ భాస్కర్ యాదవ్ తెలిపారు. మరో 5 రోజుల్లో గ్రామాలలో ఇంటింటి నల్లా కనెక్షన్ పై సర్వే నిర్వహించి ప్రతి ఇంటికి నల్లా కనెక్షన్ ఉందా రోజుకు ఎన్ని గంటలు నీటి సరఫరా ఉంటుంది. ఇంటిలో ఎంతమంది కుటుంబ సభ్యులు ఉన్నారని తెలుసుకుని యాప్‌లో నమోదు చేయడం జరుగుతుందన్నారు. యజమాని ఆధార్ కార్డు ద్వారా నల్లా నీటి కనెక్షన్ వివరాలు పొందు పరచడం జరుగుతుందని అలాగే గ్రామాలలో ఇంటి వివరాలు నమోదు కాని వారి కోసం కొత్తగా యాప్ లో నమోదు చేసి మిషన్ భగీరథ పథకం కింద నల్లా నీటి కొళాయి కనెక్షన్ వివరాలు నమోదు చేయడం

పుటాన్ దొడ్డిలో మిషన్ భగీరథపై సర్వే నిర్వహిస్తున్న అధికారులు

జరుగుతుందని ఎంపిఓ భాస్కర్ యాదవ్ తెలిపారు. గత ప్రభుత్వం మిషన్ భగీరథపథకం ద్వారా ఇంటింటికి నల్లా నీటి సరఫరా చేస్తున్నామని చెప్పిన క్షేత్రస్థాయిలో ప్రభుత్వం అనుకున్నంత పరిస్థితులు లేకపోవడంతో కాంగ్రెస్ ప్రభుత్వం గుర్తించి మిషన్ భగీరథ నల్లా నీటి కనెక్షన్ పై సర్వే చేపట్టి పథకాన్ని మరింత బలోపేతం చేసేందుకు గాను రాష్ట్ర ప్రభుత్వం మిషన్ భగీరథ నల్లా నీటి కనెక్షన్ పై సర్వే నిర్వహిస్తుంది.

బాల్య మిత్రుని వైద్యానికి అండగా నిలిచిన స్నేహితులు

పెద్దమందడి జూన్ 15 ప్రభాతవార్త: రెక్కాడితే గాని డొక్కాడని పరిస్థితి, ఓ పక్క పేదరికం మరో పక్క వరుసగా వెంటాడుతున్న రోడ్డు ప్రమాదాలతో ఆ కుటుంబ ఆర్థిక పరిస్థితి చిన్నాభిన్నమయ్యిందని సహాయం చేసి ఆదుకోవాలని బాధితుడు వాకిటి రమేష్ వేడుకుంటున్నాడు వివరాల్లోకి వెళ్లితే పెద్దమందడి మండల కేంద్రానికి చెందిన వాకిటి రమేష్ వృత్తి రీత్యా డ్రైవర్‌గా పని చేస్తున్నాడు గత మూడు సంవత్సరాల క్రితం హైదారాబాద్ ఔటర్ రింగ్‌రోడ్డుపై జరిగిన రోడ్డు ప్రమాదంలో ఎడమ కాలు, ఎడమ చేతి రెండు చోట్ల విరిగిపోయింది. అప్పట్లో ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందాడు 1996-97 విద్యా సంవత్సరంలో పెద్ద మందడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుకున్న బాల్య మిత్రులకు తన ఆర్థిక పరిస్థితి గురించి వివరించారు. అప్పట్లో కొంత ఆర్థిక సాయం చేసి హైదారాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రికి కుటుంబ సభ్యులతో కలిసి తరలించి చికిత్స చేయించారు. కోటుకున్న అనంతరం కేవలం డ్రైవర్ వృత్తినే నమ్ముకుని మళ్లీ డ్రైవర్‌గా ప్రైవేటు ట్రావెల్స్‌లో పని చేస్తుండగా గత రెండు నెలల క్రితం ఆంధ్రప్రదేశ్‌లోని భీమవరం దగ్గర జరిగినరోడ్డు ప్రమాదంలో మరోసారి కాలు విరిగిపోయింది. దీంతో దిక్కుతోచని పరిస్థితిలో పెద్దమందడిలో ఇంటి దగ్గరే ఉండి ఎవరైనా సాయం చేస్తారా అని ఎదురుచూస్తున్నాడు. బాల్య మిత్రుడైన దొడగుంట

పల్లి గ్రామానికి చెందిన వీరేష్‌కు తన పరిస్థితి గురించి మరోసారి వవరించగా తక్షణమే వీరేష్ 10 వ తరగతి వాట్సాప్ గ్రూప్‌లో వాకిటి రమేష్ పరిస్థితి గురించి సమాచారం ఇస్తు సహాయం చేద్దామని పోస్టు పెట్టగా వెంటనే రెండు రోజులలో స్పందించిన బాల్య మిత్రులు రూ.26వేలు జమ చేసిశనివారం పెద్దమందడి మండల కేంద్రంలో ఉన్న వాకిటి రమేష్ ఇంటికి వెళ్లిన బాల్య మిత్రులు శశికళ, సిరివాటి కురుమయ్య, ఫోటో స్టూడియో రమేష్‌లు నగదును అందజేశారు.ఈ డబ్బులతో హైదరాబాద్ లోని నిమ్స్ ఆసుపత్రికి వెళ్లి చికిత్స చేయించుకోనున్నట్లు తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే మేఘారెడ్డి వైద్యానికి సరిపడే ఎల్ఓసిని ఇస్తానని హామీ ఇచ్చినట్లు రమేష్ తెలిపారు. తన ఆర్థిక పరిస్థితి ఏ మాత్రం బాగాలేదని ఓ పక్కఅప్పులు, భూమి,ఇల్లు కూడా లేదని తనకు ఫోన్ పే నం.8466 941785సహాయం చేసిఆదుకోవాలని వాకిటి రమేష్ వేడుకుంటున్నాడు.

పదవి విరమణ చేసిన ప్రిన్సిపాల్‌కు ఘన సన్మానం

గద్వాల ప్రతినిధి,జూన్ 15ప్రభాతవార్త: గద్వాల జిల్లా కేంద్రంలోని నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ కమల పదవి విరమణ సందర్భంగా ఎమ్మెల్యే సతీమణి మాజీ సర్పంచు బండ్లజ్యోతి సన్మానం చేశారు. పదవి విరమణ మహోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్యే సతీమణి బండ్ల జ్యోతి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ప్రిన్సిపాల్ కమలకి ఎమ్మెల్యే సతీమణి బండ్ల జ్యోతి శాలువాకప్పి పుష్పగుచ్చం ఇచ్చి ఘనంగా సత్కరించారు.ఎమ్మెల్యే సతీమణికి ప్రిన్సిపాల్ శాలువా కప్పి పుష్పగుచ్చం ఇచ్చిఘనంగా సన్మానించారు. ఎమ్మెల్యే సతీమణి మాట్లాడుతూ గద్వాలనియోజకవర్గంలో నర్సింగ్ కాలేజీ ఏర్పాటుకోరకు ఎమ్మెల్యే కేసీఆర్‌తో మాట్లాడి ఒప్పించి గద్వాలలోనర్సింగ్ కాలేజీను ఏర్పాటు చేసే విధంగా కృషి చేసి తరగతులను నిర్వహించడం జరిగింది.ఎమ్మెల్యే కృషితో నర్సింగ్ కాలేజీ సాధించడం జరిగిందని, దానిని రూకల్పన చేసి ఎంతో మంది విద్యార్థులను నర్సింగ్ రంగంలో తీర్చిదిద్దడంలో ప్రముఖ పాత్ర ప్రిన్సిపాల్ పోషించారన్నారు. నర్సింగ్ కాలేజీ మొదటి నుంచి మూడు సంవత్సరాలు పూర్తయ్య వరకు గద్వాలలో ఎలాంటి పిల్లలకు ఇబ్బంది లేకుండామంచి ఫ్యాకల్టీతో అన్ని సౌకర్యాలతో ఎక్కడ ఇబ్బంది పడకుండా అన్ని విధాలుగా క్రమశిక్షణ కమిట్మెంట్తోతో నర్సింగ్ కాలేజీలో విద్యార్థులను అన్నివేళలా అండగా ఉంటూ ఎలాంటి ఇబ్బంది లేకుండాఅన్ని విధాలుగా సహకరిస్తూ అమ్మలా నిలవడం జరిగిందన్నారు.ఇలాంటి ప్రిన్సిపల్ గద్వాలకు రావడం చాలా సంతోషం అన్నారు. గద్వాలలో ఇంత మంది విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడం జరిగిందన్నారు. ప్రతిఒక్క విద్యార్థులు మంచిగా చదువుకొని భవిష్యత్తులో మీ తల్లిదండ్రులకు మీ గ్రామానికి గద్వాలకి , ఎమ్మెల్యేకి మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో నర్సింగ్ కాలేజీ నూతన ప్రిన్సిపాల్ లెక్చరర్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆల్‌స్టైల్స్ మార్షల్ ఆర్ట్స్ అసోసియేషన్ కమిటీ ఎన్నిక

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జూన్ 15 ప్రభాతవార్త: జిల్లా కేంద్రంలో శనివారం ఆల్‌స్టైల్స్ మార్షల్ ఆర్ట్స్ మాస్టర్ల అసోసియేషన్ ఆధ్వర్యంలో నాగర్‌కర్నూల్ జిల్లా కమిటీ సమావేశం నిర్వహించి జిల్లా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షులుగా తెప్ప శ్రీనివాసులు, ఉపాధ్యక్షులుగా ఎండి.వాజీద్ అలీ, కె.రాంబాబు, ప్రధాన కార్యదర్శిగా ఏ.రవికుమార్, సహాయ కార్యదర్శులుగా బి.చంద్రశేఖర్, బి.శేఖర్, కోశాధికారిగా వి.రాజు, ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులుగా బాలకుమార్, ఎం.శ్రీనివాసులు, ఎండి.జహంగీర్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా మొహమ్మద్ దర్వేష్‌లు ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన జిల్లా అధ్యక్షులు తెప్ప శ్రీనివాసులు మాట్లాడుతూ మార్షల్ ఆర్ట్స్, కరాటే మాస్టర్ల సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానన్నారు.మార్షల్ ఆర్ట్స్‌నే వృత్తిగా ఎంచుకొని జీవిస్తున్న మాస్టర్లకు భవిష్యత్తులో మరిన్ని ఉపాధి అవకాశాల కల్పన కోసం సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళేందుకు కృషి చేస్తానన్నారు.ఈ సమావేశంలో 4 డివిజన్ల కరాటే మాస్టర్లు పాల్గొన్నారు.

మానవత్వమా..నువ్వెక్కడా..

(మొదటి పేజీ తరువాయి)

సానుకూల స్పందన ఉండాలి. సారీ చెబితే తప్పు చేయడం, ఒప్పు చేయడం కాదు. అనుబంధాన్ని గౌరవిస్తున్నట్లు లెక్క. ఒక మెట్టు దిగి సారీ చెప్పడం చేయడం మంచి గుణం. విమర్శలు తగ్గించాలి..పరామర్శ పెంచాలి. నేనున్నా అనే ధైర్యం ఇవ్వాలి.

3.ప్రేమ భావన తగ్గడం. బయట తినే బిర్యానీ టేస్ట్‌గా ఉందనిపించినా ఇంట్లో ఉండే చద్దన్నం రుచి అయితే ఉండదు. అవుతలి వ్యక్తి ప్రేమతో ఉన్నాడా..నటిస్తున్నాడా అని చాలా సులభంగా తెలుసుకోవచ్చు. ప్లాస్టిక్ గులాబీ అందంగా ఉన్నా..వాసన ఉండదు.

అమానవీయ ఘటనలు..

(14.08.2024)

నారాయణపే జిల్లా ఊట్కూర్ మండలం చిన్నిపొర్లలో దళితకాలనీకి చెందిన పెద్ద సవారప్ప,అతని కుమారుడు సంజీవ్(28)సోదరుడు చిన్న సవారప్ప మరదలు కవితవారి పేరుపై ఉన్న పొలంలో విత్తనాలు విత్తేందుకు వెళ్లారు.వీరిపై దాయాదులు ఆశప్ప,చిన్నవెంకటప్ప,ఆటో సంజీవ్, శ్రీను, కిష్టప్ప,నట్టలప్పతోపాటు మరికొందరు రాళ్లు కర్రలతో దాడికి తెగబడ్డారు. తీవ్రంగా గాయపడిన సంజీవ్‌ను దవాఖానకు తరలించగా చికిత్స పొందుతూ మృతిచెందాడు. అయితే గత కొన్నేండ్లుగా ఉన్న పొలం వివాదాలే గొడవకు దారి తీయగా ప్రాణం పోయింది.

(14.08.2024)

-ఆరేండ్ల చిన్నారిపై కామాంధుడి అకృత్యం.అభం శుభం తెలియని ఆరేండ్ల చిన్నారిపై ఓవ్యక్తి పైశాచికంగా అత్యాచారం చేసి ఆపై హతమార్చిన ఘటన పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మండల పరిధిలోని కాట్నపల్లిలో చోటుచేసుకున్నది. మధ్యప్రదేశ్‌కు చెందిన బలరాం కాట్నపల్లిలో కూలీ చేస్తూ నివసిస్తున్నాడు.అదే గ్రామంలో ఆసిఫాబాద్ జిల్లా దాయిగాం జిల్లా కు చెందిన మహేష్ దంపతులకు ఆరేండ్ల చిన్నారి ఉంది. బలరాం కండ్లు ఆ పాపపై పడడంతో ఇంట్లో ఎవరు లేని సమయంలో పాపను ఎత్తుకెళ్లి అత్యాచారం చేసి పాప విషయం చెబుతుందని భయపడి గొంతునులిమి హత్యచేశాడు. ఆస్తి పంచాయతీ తర్వాతే అంత్యక్రియలు..

(12.06.2024)

-భర్త చనిపోవడంతో ఆస్తి తగాదాలు తెగే దాకా పోస్టుమార్టం చేయకుండా భార్య అడ్డుకున్న ఘటన యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ పంతంగి ప్రాంతంలో చోటుచేసుకున్నది. పంతంగి గ్రామానికి చెందిన హనుమంతరెడ్డికి 7ఎకరాల 24గుంటల భూమి ఉన్నది. దీనిపై అతని సోదరుడితో భూవివాదం ఉన్నది. మరోవైపు తండ్రి ఆస్తిలో వాటా కావాలని తోబుట్టువులు కోర్టుకెక్కారు. ఈక్రమంలో హనుమంతరెడ్డి ఆత్మహత్య చేసుకున్నాడు. తన భర్త చావుకు తన ఆడపడుచులు మరిదే కారణమని భార్య పోలీసులకు ఫిర్యాదు చేసింది.కోర్టులో ఉన్నభూవివాదం కేసు తెగ తెంపులు చేసుకుంటేనే భర్త అంత్యక్రియలు జరపాలంటూ ఆడపడుచులకు భార్య షరతు విధించింది. దీంతో ఇక చేసేదేమి లేక మూడు రోజులు తన భర్త శవాన్ని పోస్టుమార్టం చేయకుండా మార్చురీలోనే ఉంచడం గమనార్హం.

(17.05.2024)

-తల్లి కొన ఊపిరితో ఉండగానే బిడ్డలు ఆస్తి పంచాయతీ పెట్టిన ఘటన సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మండలం కందులవారి గూడెంలో గతమే17న చోటుచేసుకున్నది. పురిటి నొప్పులు భరించి ఐదుగురికి జన్మనిచ్చిన తల్లికి తలకొరివి పెట్టడానికి సొంత కొడుకుకు రూ.2లక్షలు ఇస్తేగానీ తన కట్టె కాలలేదు. అమ్మ బతికుండగానే ఆస్తి పంచాయతీ పెట్టడంతో గుండె పగిలింది. గ్రామానికి చెందిన వెంకటరెడ్డి, లక్ష్మమ్మ(80) దంపతులకు ఇద్దరు కుమారులు, ముగ్గురు కూతుళ్లు. భర్తతో పాటు కుమార్తె చనిపోగా తాను చిన్న కూతురు ఇంట్లో ఉంటున్నది. ఈక్రమంలో లక్ష్మమ్మ అనారోగ్యం పాలై ఆసుపత్రిలో చేరగా గత నెల17న ఆరోగ్య

సాధాసీదాగా సాధారణ సర్వసభ్య సమావేశం

నాల్‌కల్, జూన్ 15. ప్రభాతవార్త నాల్‌కల్ మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో శనివారం ఎంపిపి అంజయ్య అధ్యక్షతన సాధారణ సర్వసభ్య సమావేశం సాధాసీదాగా జరిగింది. ఆయా శాఖలకు సంబంధించిన అధికారులు ప్రశ్నో త్తరాలను చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ ఎంపిపి గౌసోద్దిన్ ఎంపిడివో సురేష్ డిప్యూటీ తహసీల్దార్ రాజిరెడ్డి ఎంఈవో మారుతి రాథోడ్ ఏఓ లావణ్య వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

మహిళలను వ్యాపార రంగంలో ముందుకు తీసుకువచ్చేలా చర్యలు

యూబిఐ రీజినల్ మేనేజర్ వికాస్

వ్యాపార రంగంలో ప్రోత్సహించడానికి మహిళలతో మాట్లాడుతున్న యూబిఐ రీజినల్ మేనేజర్ వికాస్

సిద్ధిపేట రూరల్, జూన్ 15, ప్రభాతవార్త : మహిళలను వ్యాపార రంగంలో ముందుకు తీసుకవచ్చే విధంగా నైపుణ్యాలను, ఆర్థికంగా ఎదగడానికి పలు కార్ య్రకమాలు నిర్వహించడం జరుగుతుందని యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజినల్ మేనేజర్ వికాస్ తెలిపారు. జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి అదేశాల మేరకు శనివారం మహిళలను వ్యాపార రంగంలో ప్రోత్సహించడానికి సూక్ష్మ, మధ్య, చిన్న తరహా పరిశ్రమల ద్వారా మహిళ సాధికారత సాధించడానికి ప్రణాళిక చేయడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ విద్యార్థులు, మహిళలతో ట్రాన్స్ పర్సన్స్‌లకు వ్యక్తిగత, గ్రూప్‌ల వారీగా అందుబాటులో ఉన్న పథకాలను వివరించారు. ప్రధాన మంత్రి జాన్ ధన్ యోజన, సుకన్య సమృద్ధి యోజన, ప్రధాన మంత్రి ఎంప్లాయిమెంట్ జనరేషన్ ప్రోగ్రాం, యూనియన్ ముస్టాన్ ద్వారా స్కిల్ డెవలఫ్‌మెంట్, వ్యాపార రంగంలో ముందుకు తీసుకువచ్చే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో బ్యాంకు అధికారులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

సంగారెడ్డి ఫుడ్ ఇన్స్‌పెక్టర్‌ను సస్పెండ్ చేయాలి

ఏటకు పిర్యాదు చేస్తున్న డివైఎఫ్ఐ నాయకులు

సంగారెడ్డి జూన్ 15,ప్రభాతవార్త: సంగారెడ్డి ఫుడ్ ఇన్స్‌పెక్టర్‌ను సస్పెండ్ చేయాలని డివైఎఫ్ఐ డిమాండ్ చేసింది. జిల్లా కార్యాదర్శి అనిల్ ఆద్వర్యంలో జిల్లా కమిటి సభ్యులు శనివారం జిల్లా కలెక్టరేట్‌లోని ఏఓకు వినతి పత్రం అందజేశారు.జిల్లా వ్యాప్తంగా రెస్టారెంట్లు, బార్,హోటల్‌లలో కల్తీజరిగి, ప్రజలు ఇబ్బందుల పాలవుతున్నా, వీటిని అరికట్టాల్సిన ఫుడ్ ఇన్స్ పెక్టర్ అయా యాజామాన్యలకు తోత్తుగా మారి పట్టించుకోవడంలేదని పిర్యాదులో పెర్కొన్నారు.ప్రజలకు అందుబాటులో ఉండకుండా,విధులలో నిర్లక్ష్యం వహిస్తున్న, ఫుడ్ ఇన్స్ పెక్టర్‌ను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.జిల్లా వ్యాప్తంగా పలు హోటళ్ళు,రెస్టారెంట్లు,బార్లు విచ్చలవిడిగా కల్తీలకు పాల్పడుతున్నారని,కుళ్ళిపోయిన ఆహరపదార్థలు వినియోగదారులకు ఇస్తున్నారని,గతంలో ఝమ్,ఝమ్ దాభాలో తిన్నవారు కొందరు అస్వస్థకు గురయ్యారని, నేషనల్ మార్ట్‌లో గడువుదాటిన సరుకులు అమ్మడం జరిగిందని,సదాసివపేటలోని ఒక హోటల్ ఆహరంతిని కొంతమంది అస్వస్థకు గురయ్యారని పిర్యాదులో పెర్కొన్నారు.కల్తీని అరికట్టడానికి కఠిన చర్యలు తీసుకోవాలని, ఫుడ్‌ఇన్స్ పెక్టర్‌ను సస్పెండ్ చేయాలని లేని పక్షంలో డివైఎఫ్ఐ తరపున అందోళన చేపడతామని వారు పెర్కొన్నారు.పిర్యాదు చేసిన వారిలో సాయి,శ్రీశైలం,శ్రీను తదితరులు పాల్గొన్నారు.

నేడు నల్ల పోచమ్మ అమ్మవారికి బండ్ల ఊరేగింపు

మెదక్ మున్సిపాలిటీ, జూన్15 ప్రభాతవార్త: మృగశిర కార్తె పురస్కరించుకొని మెదక్ జిల్లా కేంద్రంలోని ఆటోనగర్‌లో వెలసిన మాతా నల్ల పోచమ్మకు ఈ నెల 16న ఆదివారం సాయంత్రం 6 గంటలకు బండ్ల ఊరేగింపు నిర్వహించనున్నట్లు ఆలయ ధర్మకర్తలు ఎల్. లింగారెడ్డి, ఎల్. మల్లారెడ్డిలు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం ఉదయం శ్రీ నల్ల పోచమ్మ అమ్మవారికి వేద బ్రాహ్మణ పండితుల వేద మంత్రోచ్ఛరణల మధ్య పంచామృతాలతో అభిషేకం, పట్టు వస్త్రాలు, వివిధ పుష్పాలతో విశేషాలంకరణలో ప్రత్యేక పూజలు జరుగుతాయని వారు తెలిపారు. అనంతరం అమ్మవారికి ఓడి బియ్యం సమర్పణ ఉంటుందని, సాయంత్రం 6 గంటలకు అమ్మవారికి బండ్ల ఊరేగింపు ఉంటుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మెదక్ పట్టణంతో పాటు పరిసర గ్రామాల్లోని ప్రజలు పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులై అమ్మవారి ఆశీస్సులు పొందాలని ఆలయ ధర్మకర్తలు కోరారు.

నిందితులను బహిరంగంగా ఉరి తీయాలి

హుస్నాబాద్,జూన్15,ప్రభాతవార్త లంబాడి బాలికపై అత్యాచారం చేసిన నిందితులను బహిరంగంగా ఉరి తీయాలని లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు రాజునాయక్ డిమాండ్ చేశారు.శనివారం పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ పోలీసుల నిర్లక్ష్యం తోనే హైదరాబాద్ నడివొడ్డున మైనర్ బాలిక అత్యాచారం,హత్య జరిగిందని ఆరోపించారు.వారం రోజుల క్రితమే మైనర్ బాలిక వసంత తప్పిపోయిందని ఫిర్యాదు అందగానే పోలీసులు స్పందించకపోవడంతోనే ఈ సంఘటన జరిగిందన్నారు.పోలీసుల నిర్లక్ష్యపు దర్యాప్తుకు ఇది నిదర్శనమన్నారు.కేసు విషయం ఆడిగేందుకు వెళ్లే వారిపై అక్కడి పోలీసులు సిసి కెమోరాలు లేవనే నిర్లక్ష్య సమాదానం చెప్పడం సిగ్గుచేటన్నారు.బాలిక అత్యాచారం,హత్య చేసిన నిందితుడిని బహిరంగంగా ఉరి తీయడంతో పాటు పోలీసులపై సైతం ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.బాదిత కుటుంబానికి రూ 50లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని హుస్నాబాద్‌లోని బంజారా భవన్‌లో శనివారం గిరిజన నాయకులు వంటావార్పు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభు త్వం బంజారా భవన్ వెల్లేందుకు వెంటనే రోడ్డు వేయడంతో పాటు రోడ్డు కు అడ్డంగా ఉన్న ఇండ్లను తొలగించాలని డిమాండ్ చేశారు.వెంటనే బం జారా భవన్‌కు రోడ్డు వేయని పక్షంలో నిరసన కార్యక్రమాలు ఏర్పాటు చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో లంబాడి హక్కుల పోరాట సమితి నాయకులు సత్యం నాయక్, వీరన్న నాయక్,చంద్రు. శ్రీనివాస్,శ్రీనునాయక్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

అధికారులతో కలిసి మార్కెట్ యార్డును పరిశీలిస్తున్న ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి

మార్కెట్ యార్డు షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణ పనులు వేగవంతం చేయండి

పటాన్‌చెరు,జూన్ 15,ప్రభాతవార్త: పటాన్‌చెరు వ్యవసాయ మార్కెట్ యార్డులో 20 కోట్ల రుపాయల అంచనా వ్యయంతో నిర్మిస్తున్న 168 దుకాణాల సముదాయం పనులను వేగవంతం చేయాలని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. శనివారం సాయంత్రం మార్కేటింగ్ శాఖ అధికారులతో కలిసి మార్కెట్ యార్డులో చేపడుతున్న షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణ పనులను స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...14 ఎకరాల సువిశాల విస్తీర్ణంలో అన్ని రకాల వసతులతో మార్కెట్ యార్డును ఏర్పాటు చేయడం జరగిందని తెలిపారు. తెలంగాణతో పాటు మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాలకు చెందిన రైతులు, వ్యాపారులు మార్కెట్ యార్డులో క్రయ విక్రయాలు నిర్వహిస్తున్నా రని తెలిపారు. అందుకు అనుగుణంగా 20 కోట్ల రుపాయలతో 168 దుకాణాల సముదాయం నిర్మిస్తున్నామని తెలిపారు. ఎన్నికల కోడ్ మూలంగా నిర్మాణ పనుల్లో జాప్యం ఏర్పడిదని, త్వరలోనే పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. కూరగాయలు, ఉల్లితో పాటు మేకలు, గోర్రెల మార్కెట్ ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఇందుకు సంబంధించి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెటింగ్ ఎడి మాధవరెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, కమిటీ కార్యదర్శి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

టేక్మాల్ ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో నోట్ బుక్స్‌పంపిణీ

టేక్మాల్, జూన్ 15 ప్రభాతవార్త: సమాజ సేవలో మేము సైతం అంటు టేక్మాల్ ప్రెస్ క్లబ్ సభ్యులు ముందుకు కదిలారు. అనుకున్నదే తడువుగా శనివారం టేక్మాల్ మండల పరిధిలోని మల్కాపూర్ ప్రాథమిక పాఠశాలలోని 47 మంది విద్యార్థులందరికి నోట్ బుక్స్, పెన్నులు పెన్సిళ్లు అందజేశారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు మాట్లాడుతూ సొంత లాభం మాని.. పరుల కొసం పాటు పడుదాం అనే నినాధంతో ఈ కార్యక్రమాన్ని మొదలు పెట్టినట్లు వారు చెప్పారు. మారు మూల ప్రాంతాల్లోఇ పేద కుటుంభాలు అర్థికంగా లేక పోవడంతో చాల ఇబ్బందులకు గురైతారన్నారు. ప్రభుత్వం పాఠ్యపుస్తకాలను అందజేస్తుంది. తమ వంతుగా విద్యార్థులకు నోట్స్ బుక్స్‌ను అందజేయాలన్న ఆలోచనతో ముందుకు సాగినట్లువారు చెప్పారు. కుసంగి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు విశ్వనాథం మాట్లాడుతూ ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ చేయడం అనేది గొప్ప నిర్ణయమన్నారు. పిఆర్‌టియు మండల శాఖ అధ్యక్షులు అమీరోద్దిన్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారానికి ఎప్పుడు కలం పట్టుకొని పాత్రికేయులు వారి వంతుగా విద్యార్థులకు నోట్స్ బుక్స్ పంపిణీ చేయడం సంతోషకరమన్నారు. సీనియర్ ఉపాధ్యాయులు దుర్గయ్య మాట్లాడుతూ గత 35 ఏళ్ల ఉపాధ్యా వృత్తిలో ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో ఇలాంటి కార్యక్రమాలు చూడలేదని టేక్మాల్ ప్రెస్‌క్లబ్ తీసుకున్న నిర్ణయం హర్షించదగ్గదన్నారు. ఇందులో టీయుడబ్ల్యుజె టేక్మాల్ మండల అధ్యక్షులు యాదయ్య, నాయకులు ఆనంద్, రమేష్, బాగయ్య, మహేందర్, క్రిష్ణ, శ్రీనివాస్,నవీన్, యాదగౌడ్, అశోక్, సుధాకర్,వెంకట్,పవన్, రాజు, పాఠశాల ప్రధనోపాధ్యాయులు సహదేవ్, ఉపాధ్యాయులు నరేష్, మల్కాపూర్ పంచాయితీ కార్యదర్శి అనితన, విద్యాకమిటీ సభ్యులు తదితరులున్నారు.

మూడు నెలల నుండి మూలుగుతున్న కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ చెక్కులు

ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షులు పుర్ర ప్రభాకర్

కొల్చారం, జూన్15 ప్రభాతవార్త: దేవుడు వరం ఇచ్చినా పూజారి కరుణించడం లేదన్న చందంగా ఉంది అధికారుల తీరు.. కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ పథకానికి సంబంధించిన చెక్కులు మంజూరై మూడు నెలలు గడుస్తున్నా ఎన్నికల కోడ్ అంటూ అధికారులు కాలయాపన చేస్తున్నారని, జిల్లా కలెక్టర్ స్పందించి లబ్ధిదారులకు చెక్కులను వెంటనే పంపిణీ చేయాలని ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షులు పుర్ర ప్రభాకర్ అన్నారు. శనివారం మండల కేంద్రమైన కొల్చారం గ్రామంలో పుర్ర ప్రభాకర్ విలేకరుల సమావేశంలో మాట్లాడారు. చెక్కులు మంజూరై మూడు నెలలు గడుస్తున్నా ఎన్నికల కోడ్ అంటూ పంపిణీ చేయకుండా అధికారులు జాప్యం చేస్తున్నారని ప్రభాకర్ అన్నారు. జిల్లా కలెక్టర్ స్పందించి వెంటనే లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేయాలని అన్నారు. ఎన్నో అప్పులు చేసి తల్లిదండ్రులు పెళ్లిళ్లు చేస్తే అధికారులు కాలయాపన చేయడం ఏంటని ప్రభాకర్ ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అంసానిపల్లిలో పాఠ్యపుస్తకాల పంపిణీ

కొల్చారం, జూన్15 ప్రభాతవార్త: కొల్చారం మండల పరిధిలోని అంసాన్‌పల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు శనివారం ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ ఉపాధ్యాయులతో కలిసి పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్‌ను అందజేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యా యులు సత్యనారాయణ మాట్లాడుతూ బడి ఈడు పిల్లలను బడిలో చేర్పించాలని, ప్రభుత్వ పాఠశాలల్లో ప్రభుత్వం అన్నిరకాల సౌకర్యాలు కల్పిస్తుందన్నారు. ఉచితంగా పాఠ్యపుస్తకాలు, ఏక రూర దస్తులు, మధ్యాహ్న భోజనం లాంటి ఎన్నో సౌకర్యాలు కల్పిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఈటెల రాజేందర్‌ను సన్మానించిన బీజేపీ నేతలు

మెదక్ మున్సిపాలిటీ, జూన్15 ప్రభాతవార్త: మల్కాజిగిరి ఎంపీగా భారీ మోజారిటీతో గెలిచిన ఈటెల రాజేందర్‌ను హైదరాబాద్‌లోని ఆయన స్వగృహంలో మెదక్ బీజేపీ నేతలు కలిసి ఘనంగా సన్మానించారు. బీజేపీ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి, నిజాంపేట జెడ్పీటీసీ పంజా విజయ్ కుమార్ ఆధ్వర్యంలో ఈటెల రాజేందర్‌ను మెదక్ బీజేపీ నేతలు కలిసి సత్కరించారు. ఈ సందర్భంగా పంజా విజయ్ కుమార్ మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ సత్తా చాటాలని ఈటెల రాజేందర్ సూచించినట్లు తెలిపారు. గ్రామ స్థాయిలో పార్టీ బలోపేతానికి బీజేపీ శ్రేణులు సైనికుల్లా పనిచేయాలని కోరినట్లు ఆయన వివరించారు. ఈటెల రాజేందర్ సూచనలు, సలహాలతో మెదక్ నియోజకవర్గంలో పార్టీ పటిష్టతకు కృషి చేస్తామన్నారు. మెదక్ ఎంపీ రఘునందన్‌రావు ఆధ్వర్యంలో మెదక్ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్తామన్నారు. పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు, మాజీ మున్సిపల్ చైర్మన్ చల్లా నరేందర్, మల్కా సత్యనారాయణ, ముక్క సుధాకర్, కల్కి నాగరాజు, వడ్ల జనార్ధన్, లోకమయిన లోకేస్, సుంకోజు రాజు, అంకం శ్రీనివాస్, అల్లం మధు, జక్కుల శేఖర్, నాగరాజు, బుద్ధి ఆంజనేయులు తదితరులు ఉన్నారు.

గోవులను హింసించి చంపే వారిపై చర్యలు తీసుకోవాలి

వెల్దుర్తి, జూన్15 ప్రభాతవార్త: గోవులను హింసించి చంపే వారిపై తగిన చర్యలు తీసుకోవాలని భజరంగ్‌దళ్, వీహెచ్‌పీ నాయకులు శనివారం మండల కేంద్రమైన వెల్దుర్తిలోని స్థానిక తహశీల్దార్ తులసీరామ్, ఎస్ఐ నవతాగౌడ్‌లకు వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా వీహెచ్‌పీ, భజరంగదళ్ నాయకులు మాట్లాడుతూ సకల దేవాతా స్వరూపం గోమాత అని, వేద కాలం నుండి గోవును ఆరాధ్య దేవతగా భావించి హిందువులు పూజిస్తున్నారని అన్నారు. దేశ ఆర్థికానికి, పర్యవరణ పరిరక్షణకు, వ్యవసాయానికి, మానవళి ఆరోగ్య రక్షణకు గోమాత ఆధారమని అన్నారు. అలాంటి గోమాతను, గో సంతతిని విచ్చలవిడిగా వధిస్తున్నారని, గోవులను కాపాడాలనే ఉద్దేశంతో దేశీ గోవంశ రక్షణ సంవర్ధన కమిటీ ఆధ్వర్యంలో విశ్వహిందూ పరిషత్, భజరంగ్‌దళ్‌ల ఆధ్వర్యంలో స్థానిక తహశీల్దార్ తులసీరామ్, ఎస్ఐ నవతాగౌడ్‌లకు వినతిపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో భజరంగ్‌దళ్, వీహెచ్‌పీ నాయకులు చందు, నవీన్ పటేల్, విక్రమ్, యాదగిరి, మల్లేష్, రమేష్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.

ప్రశాంత వాతావరణంలో బక్రీద్ పండుగను జరుపుకోవాలి

పెద్దశంకరంపేట, జూన్15 ప్రభాతవార్త: ప్రశాంత వాతావరణంలో బక్రీద్ పండుగను జరుపుకోవాలని పెద్దశంకరంపేట ఎస్ఐ శంకర్ అన్నారు. శనివారం పోలీస్ స్టేషన్ ఆవరణలో నిర్వహించిన పీస్ కమిటీ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. బక్రీద్ పండుగను ప్రశాంత వాతావరణంలో ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలని సూచించారు. సామాజిక మాధ్యమాల్లో వచ్చే వార్తలపై అప్రమత్తంగా ఉండాలని, ఏ చిన్న సమస్య వచ్చినా పోలీస్ అధికారులకు తెలియజేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జంగం శ్రీనివాస్, నాయకులు దానంపల్లి నారాగౌడ్, రాజేందర్‌గౌడ్, సుభాష్‌గౌడ్, గంగారెడ్డి, భానుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

టీపీటీఎఫ్ విద్యా సదస్సును విజయవంతం చేయండి

సంగయ్య, వెంకట్రామిరెడ్డి

కొల్చారం, జూన్15 ప్రభాతవార్త: టీపీటీఎఫ్ గజ్వేల్ జోన్ ఆధ్వర్యంలో జరిగే విద్యా సదస్సును విజయవంతం చేయాలని టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు వి. సంగయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకట్రామిరెడ్డిలు పిలుపునిచ్చారు. శనివారం వారు విలేకరులతో మాట్లాడుతూ ఈ నెల 16వ తేదీన గజ్వేల్ పట్టణంలోని మహతి ఆడిటోరియంలో టీపీటీఎఫ్ అధికార మాస పత్రిక ఉపాధ్యాయ దర్శిని ప్రధాన సంపాదకులు ప్రకాష్‌రావు ఉద్యోగ విరమణ సందర్భంగా టీపీటీఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించే విద్యా సదస్సుకు ఉపాధ్యాయులు, మేధావులు, విద్యా అభిమానులు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సదస్సులో సంక్షేమంలో సామాజిక విలువలు అనే అంశంపై ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ చింతకింది కాసీం, విద్యారంగ సంక్షోభం కర్తవ్యాలు అనే అంశంపై ఏపీటీఎఫ్ పూర్వ రాష్ట్ర అధ్యక్షులు నరసింహారెడ్డి, ఆట, పాట, మాట అనే అంశంపై అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య విమలక్కలు వక్తలుగా ప్రసంగిస్తారని అన్నారు. కావున జిల్లా వ్యాప్తంగా ఉన్న ఉపాధ్యాయులు, సాహిత్య అభిమానులు, విద్యాభిమానులు హాజరై విద్యా సదస్సును విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా రాష్ట్ర అధ్యక్షులు అశోక్, ప్రధాన కార్యదర్శి నాగిరెడ్డి, మాజీ అధ్యక్షులు కొండల్‌రెడ్డి, మాజీ అధ్యక్షులు రామచంద్రం, ఫెడరేషన్ సీనియర్ నాయకులు రాములు, తిరుపతిరెడ్డిలు హాజరవుతున్నారని వివరించారు.

టిపిటిఎఫ్ విద్యా సదస్సును జయప్రదం చేయండి

గజ్వేల్, జూన్ 15 (ప్రభాతవార్త): టిపిటిఎఫ్ గజ్వేల్ జోన్ ఆధ్వర్యంలో జరిగే విద్యా సదస్సును విజయవంతం చేయాలని టిపిటిఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ రాజులు పిలుపునిచ్చారు. శనివారం పలు ప్రభుత్వ పాఠశాలల్లో టిపిటిఎఫ్ విద్యా సదస్సు కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గజ్వేల్ పట్టణంలోని మహతి ఆడిటోరియంలో టిపిటిఎఫ్ అధికార మాసపత్రిక ఉపాధ్యాయ దర్శిని ప్రధాన సంపాదకులు ప్రకాష్‌రావు ఉద్యోగ విరమణ సందర్భంగా టిపిటిఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించే విద్యా సదస్సుకు ఉపాధ్యాయులు, మేధావులు, విద్యా అభిమానులు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సదస్సులో సంక్షోభంలో సామాజిక విలువలు అనే అంశంపై ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ చింతకింది కాసీం, విద్యారంగ సంక్షోభం-కార్తవ్యాలు అనే అంశంపై ఏపిటిఎఫ్ పూర్వ రాష్ట్ర అధ్యక్షుడు ఏ.నర్సింహారెడ్డి, ఆట-పాట-మాట అనే అంశంపై అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య విమలక్కలు వక్తలుగా ప్రసంగించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పూర్వ అధ్యక్షుడు రామచంద్రం, జిల్లా ప్రధాన కార్యదర్శి అన్నవెల్లి మల్లికార్జున్, జోన్ కన్వీనర్ గోక విద్యాసాగర్, గజ్వేల్ అధ్యక్షుడు పాపగారి పాపిరెడ్డి, తాళ్ల నాగరాజు, సీనియర్ కార్యకర్తలు ఎల్లయ్య, కరుణాకర్, సురేష్, హఫీజ్, రమేష్, హరిబాబు, మోహన్‌రావు, పెంటయ్య తదితరులు పాల్గొన్నారు.

గజ్వేల్‌లో కెసిఆర్ మార్క్ డెవలప్మెంట్ కనబడటంలేదా?

-మాజీ ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి

గజ్వేల్, జూన్ 15 (ప్రభాతవార్త): కేంద్రంలోని నరేంద్రమోడి మార్క్ డెవలప్మెంట్ ఏమిటని బిజెపి నాయకులను మాజీ ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి ప్రశ్నించారు. శనివారం గజ్వేల్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కుల మతాల పేరుతో ఓట్లను బిచ్చగాళ్ళ మాదిరిగా అడుగుతూ రాజకీయ లబ్ధి పొందుతున్న ఏకైక పార్టీ బిజెపి అన్నారు. కేంద్రంలోని నరేంద్రమోడి సర్కార్‌కు ప్రాంతీయ పార్టీలపై ఆధారపడాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. నరేంద్రమోడి సర్కార్ అబద్దపు హామీలతో గద్దెనెక్కిందని, మోసపూరిత హామీలు ఇచ్చి ప్రజలు నమ్మే విధంగా ప్రచారం చేశారన్నారు. యువతకు రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి ఏ రంగంలో కూడా ఉద్యోగాలు కల్పించలేదన్నారు. కొందరు స్థానికంగా ఉండే బిజెపి వెదవలు కెసిఆర్‌పై చేస్తున్న విమర్శలు మానుకోవాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కెసిఆర్ మార్క్ డెవలప్మెంట్ ఉందని, బిజెపి వెదవలకు అది అర్థం కావడంలేదన్నారు. గత పది సంవత్సరాల హయాంలో కెసిఆర్ అమలుచేసిన సంక్షేమ పథకాలను, కెసిఆర్ అభివృద్ధి చేసిన విధంగా బిజెపి పాలిత రాష్ట్రాల్లో అమలుచేసే దమ్ము ధైర్యం బిజెపి నాయకులకు లేదన్నారు. గజ్వేల్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అన్ని హంగులతో అభివృద్ధి చేశారని, రైతులకు సాగునీరు అందించడానికి కాళేశ్వరం, కొండపోచమ్మ సాగర్, మల్లన్నసాగర్ లాంటి ప్రాజెక్టులు నిర్మాణం చేయడం జరిగిందని, ఎండల్లో సైతం రైతులకు సాగునీరు అందించిన ఘనత కెసిఆర్‌ది అన్నారు. ప్రతి ఇంటికి నల్లాల ద్వారా సురక్షితమైన గోదావరి జలాలను అందించడం, గజ్వేల్‌లో కెజి టు పిజి వరకు ఎడ్యుకేషన్‌హబ్, ఐటి బిల్డింగ్, మహతి ఆడిటోరియం, అగ్రికల్చర్, ఫారెస్ట్ కళాశాలలు, హార్టికల్చర్ యూనివర్సిటీ, రింగ్‌రోడ్డు, మున్సిపల్ కార్యాలయం, కుల సంఘాల భవనాలు ఎన్నో సకల అభివృద్ధి చేశారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి ఆరు నెలలు అయినా ఇంత వరకు ఏ ఒక్క హామీని నెరవేర్చలేదని, తక్షణమే కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు.

గోవధను ఆపండి

చిన్నశంకరంపేట,జూన్ 15,ప్రభాతవార్త: గోవధను ఆపాలని బిజెవైఎం జిల్లా కోశాధికారి మధు పోలిసులను కోరారు. శనివారం నాడు గోవధను ఆపాలని కోరుతూ చిన్నశంకరంపేట ఎస్ఐ నారాయణగౌడ్‌కు వారు వినతి పత్రం అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ హిందువులు దైవంగా భావించే గోమాతను చంపి తింటున్నారని ఆవేదన వ్యక్త చేశారు. రవాణా చేసే వారిపైన చట్టరీత్యా శిక్షించాలని కొరినట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు ఆకుల రాజు, బీజేవైఎం ఉపాధ్యక్షులు బాబు, ప్రసాద్, రాంప్రసాద్, బానోత్ సర్దార్, సతీష్ కుమార్‌లు పాల్గొన్నారు.

రశీదు తప్పని సరిగా ఇవ్వాలి

చిన్నశంకరంపేట,జూన్ 15,ప్రభాతవార్త: విత్తనాలు కొనుగోలు చేసిన రైతులకు తప్పనిసరిగా రశీదు ఇవ్వాలని మండల వ్యవసాయాధికారి లక్ష్మీ ప్రవిణ్ తెలిపారు. శనివారం మండలంలో విత్తన దుకాణాలను ఆయన సందర్శించి రికార్డులను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ విత్తనాలను కొనుగోలు చేసిన రైతులకు తప్పనిసరిగా బిల్లులో సంతకం తిసుకొని రశీదు ఇవ్వాలని, అలాగే రైతుల వివరాలను ఎప్పటికప్పుడు రిజిస్టర్‌లలో నమోదు చేయాలని సూచించారు. రైతులు తప్పనిసరిగా ఇచ్చిన రశీదులను భద్రపర్చుకోవాలని సూచించారు. ప్రభుత్వం నిర్ణయించే ధరలకే ఎరువులను విక్రయించాలని, లేకపోతే కఠిన చర్యలను తిసుకుంటామని ఆయన హెచ్చరించారు.

ఎండు గంజాయి అమ్ముతున్న వ్యక్తి అరెస్టు

పటాన్‌చెరు,జూన్ 15,ప్రభాతవార్త: పటాన్‌చెరు మండల పరిధిలోని ఇస్నాపూర్ తేజ కాలనీలో ఎండు గంజాయిని అమ్ముతున్న జార్ఖండ్ రాష్ట్రానికి చెందిన సాజిద్ ఇక్బ్ అనే వ్యక్తిని మెదక్ డివిజన్ ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆ వ్యక్తి నుండి 620 గ్రాములు ఎండు గంజాయి స్వాధీనం చేసుకోని కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ప్రోహిబిషన్ ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు పాల్గొన్నారు.

అత్యాచారాలు అరికట్టలేని ప్రభుత్వాన్ని బర్తరఫ్ చేయాలి

హుస్నాబాద్,జూన్15,ప్రభాతవార్త గిరిజనులపై అత్యాచారాలు అరికట్టలేని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని వెంటనే బర్తరఫ్ చేయాలని బిజెపి గిరిజన మోర్చ జిల్లా మాజీ అధ్యక్షుల